ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 08 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 251 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

వివాదాస్పద ఆశారామ్ బాపూకు మధ్యంతర బెయిల్

ఆరోగ్య కారణాలతో మంజూరు చేసిన సుప్రీం

న్యూఢిల్లీ ,జనవరి7(ప్రజాజ్యోతి): అత్యాచార కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామీజీ ఆశారాం బాబాకు ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల నేపథ్యంలో న్యాయస్థానం

మిగతా1 2లో..

మరోసారి గురుకులంలో ఫుడ్ పాయిజన్

23 మంది విద్యార్థుల అస్వస్థత

హైదరాబాద్,జనవరి 7 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ పరంపర కొనసాగుతూనే ఉంది. సీఎం, మంత్రులు గురుకులాల బాట పట్టినా విద్యార్థుల హాస్టల్స్‌లో ఎలాంటి మార్పులు రావడం లేదు. రోజు రోజుకు విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతూ

మిగతా 2లో..

కేబినేట్ అనుమతులు లేకుండా భారీగా నగదు బదిలీ

ఆర్థికశాఖ అనుమతులు లేకుండా ఎలాచేశారు?

విదేశీ సంస్థకు నేరుగా నగదు తరలింపుపై హైకోర్టు విస్మయం

ఈ లావాదేవీలపై లోతుగా విచరణ జరగాల్సిందే

క్వాష్ పిటిషన్ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు

గ్రీన్‌కో సంస్థలపై ఎసిబి దాడులతో కూపీలాగే యత్నాలు

హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ కార్ రేసు కేసులో వేగంగా పరిణామాలు మారుతున్నాయి. హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువడిన వెంటనే, ఏసీబీ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో కీలకంగా వ్యవహరిస్తున్న గ్రీన్‌కో సంస్థ , దాని అనుబంధ సంస్థల కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, మచిలీపట్నం కార్యాలయాల్లో సోదాలు సాగాయి. నిందితుల ఇళ్లపై సోదాలు చేపట్టేందుకు కోర్టు నుండి సెర్చ్ వారెంట్‌ను కూడా పొందింది. అయితే.. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆర్డర్ కాపీ సిద్ధమైంది. ఈ ఆర్డర్ కాపీలో జడ్జి లక్ష్మణ్ సంచలన అంశాలు ప్రస్తావించారు. హెచ్ఎండిఎ పరిధికి మించి డబ్బు బదిలీ జరిగిందని హైకోర్టు వెల్లడించింది.. కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలని హైకోర్టు సూచించింది.

మిగతా 2లో..

కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు

16న విచారణకు రావాలని ఆదేశం

హైదరాబాద్, జనవరి 7 (ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారంహాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ

మిగతా 12లో..

బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు హైకోర్టు షాక్

- ఏసీబీ కేసులో క్వాష్ పిటిషన్ కొట్టివేత
- విచారణకు ఏసీబీకి అనుమతించిన హైకోర్టు
- సుప్రీంను ఆశ్రయించిన కేటీఆర్
- నేడో రేపో విచారణకు వచ్చే అవకాశం
- సుప్రీంలో ప్రభుత్వం కేటీఆర్‌పై పిటిషన్

కేటీఆర్ కన్నా ముందే పిటిషన్‌దాఖలు చేయడంతో ఖంగు

హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి): భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు ముగించిన హైకోర్టు.. మంగళవారం తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల పాటు మధ్యంతర

మిగతా 2లో..

ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా

ఇవాల్టి అడ్డంకులే రేపటి విజయానికి సోపానాలు

నా పునరాగమనం ఎదురుదెబ్బ కంటే బలంగా ఉంటోంది

క్వాష్ పిటిషన్ కొట్టివేత తరవాత ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్

హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఏసీబీ కేసుపై కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఎత్తివేయడంతో ఏ క్షణమైనా కేటీఆర్ అరెస్ట్ పక్కా అంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ ఎదురు దెబ్బల నుంచి బలంగా

మిగతా 2లో..

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

- బ్లాక్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు
- ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం
- హైదరాబాద్ బ్రాండ్ కోసం కేటీఆర్ కష్టపడ్డారు
- ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
- మీడియా సమావేశంలో హరీష్‌రావు వివరణ

హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని

మిగతా 2లో..

నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం

95కు చేరిన భూకంప మృతులు

భారత్‌లోనూ సరిహద్దు ప్రాంతాల్లో ప్రకంపనలు

న్యూఢిల్లీ,జనవరి7(ప్రజాజ్యోతి): నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం వచ్చింది. భూకంప తీవ్రతతో 36మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. మంగళవారం ఉదయం ఇక్కడ భూకంపం సంభవించడంతో రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.1గా రికార్డు అయింది. కొన్ని క్షణాల పాటు ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. ఘటనలో 95 మంది మరణించారు. అంతకంతకూ మృతుల సంఖ్యల పెరుగుతోంది.

మిగతా 12లో..

ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17వరకు నామినేషన్ల స్వీకరణ
- 20వరకు నామినేషన్ల ఉపసంహకరణ
- 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్

న్యూఢిల్లీ, జనవరి 7 (ప్రజాజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడువు

మిగతా 12లో..

క్షీణించిన ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం

ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం

పట్నా,జనవరి7(ప్రజాజ్యోతి): ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను ఆస్పత్రికి తరలించారు. బీపీఎస్‌సీ వ్యవహారంలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను సోమవారం పోలీసులు భగ్నం చేసి.. అదుపులోకి తీసుకున్న విషయం

మిగతా 12లో..

ప్రియాంకగాంధీపై బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు..

పరస్పర దాడులకు తెగబడ్డ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు

నాంపల్లి బిజెపి కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి

ప్రతిగా గాంధీభవన్‌పై దాడికి దిగిన బిజెపి శ్రేణులు

రంగంలోకి దిగి చెదరగొట్టిన పోలీసులు

కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

- యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం
- తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం
- హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు
- ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి, ధర్మపురి
- బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన పిసిసి
- ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్న మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి): బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు పరస్పర దాడులతో హైదరాబాద్ నాంపల్లి ప్రాంతంలోని ఈ రెండు పార్టీ ఆఫీసుల వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ కాల్కాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిదురి చేసిన వ్యాఖ్యలపై వివాదం కొనసాగుతోంది. రమేష్ బిదురి వ్యాఖ్యలకు నిరసనగా, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కేంద్ర మంత్రులను అడ్డుకోవాలని యూత్ కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేసి, రమేష్ బిదూరి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో ఓ బీజేపీ కార్యకర్త తలకు తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనికి ప్రతిగా, కోపోద్రిక్తులైన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలపై కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించడంతో, ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తరవాత బిజెపి కార్యకర్తలు దాడికి దిగడంతో

మిగతా 2లో..

2 లో

దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

- అంతగా డబ్బులుఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి
- కేటీఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది
- సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్
- భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు

హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి): దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై

మిగతా 12లో..

సంపాదకీయం

చైనా జలఖడ్గంపై దృష్టి పెట్టాల్సిందే!

చైనా ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉంటుంది. పొరుగు దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, ఎదుగుతున్న దేశాలకు ఎసరు పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. కరోనాతో ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన చైనా తన మనుగడ, పెత్తనం కోసం ఎంతకైనా తెగిస్తుందని రుజువు చేసింది. తాజాగా హెచ్ఎంపివి వైరస్ కూడా ఇలాంటిదే. కరోనా సమయంలోనూ తమకు సంబంధం లేదని బుకాయించింది. అలాగే ఇప్పుడీ కొత్త వైరస్‌పైనా ప్రపంచాన్ని బుకాయిస్తోంది. ఎలాంటి ప్రాణాంతకం కాదని చెబుతోంది. చైనా తన మార్కెట్ పరిధిని పెంచుకునే ప్రయత్నంలో ఎలాంటి దురాగతాలకైనా పాల్పడుతుందనడానికి ఇవి నిదర్శనాలు. ఇకపోతే ఇప్పుడు చైనాతో అతిపెద్ద ముప్పు ఏర్పడబోతోంది. భారత్, నేపాల్‌లతో చైనా తన సరిహద్దుల ముక్కోణపు కూడలికి బాగా దగ్గరగా యార్లుంగ్ జాంగ్బో నదిపైన, గంగా ఉపనదిపైన టిబెట్‌లో కొత్త డ్యామ్‌ను నిర్మిస్తున్నదని వార్తలు వచ్చాయి. ఈ వార్త కొన్ని సంవత్సరాలుగా వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైంది. నిజానికి ఈ డ్యామ్ నిర్మాణం జరిగితే భారత్ భద్రతకు తీవ్ర ముప్పు ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అలాంటిదేమీ లేదని తాజాగ ఆచైనా ప్రకటించింది. దీంతో భారత్‌కు ఎలాంటి ఉపద్రవం రాదని న మ్మబలికింది. చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్రకు టిబెట్ పేరు అయిన యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతాల్లో ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించింది. జల విద్యుత్ ప్రాజెక్టు యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతంలో ఉంటుంది. హిమాలయ ప్రాంతంలో ప్రధాన ఇరుకైన లోయలో డ్యామ్ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నది నాటకీయంగా మలుపు తీసుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవహించి, చివరగా బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. ఆ డ్యామ్ చైనాకు నదీ ప్రవాహంపై నియంత్రణాధికారం కల్పిస్తుందని, ప్రాజెక్టు స్థాయి కారణంగా సరిహద్దు ప్రాంతాలను వరదల్లో ముంచెత్తేందుకు అవకాశం ఇస్తూ, సంక్షోభ సమయాల్లో అధిక మొత్తంలో నీటి విడుదలకు వీలు కల్పిస్తుందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, బ్రహ్మపుత్ర నదిపై చైనా భాగంలో డ్యామ్ నిర్మాణాన్ని ఆమోదించాలన్న తన నిర్ణయాన్ని చైనా సమర్థించుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించాలన్న చైనా యోచనపై భయాందోళనలు అనవసరమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ డిసెంబర్ 27న అన్నారు.మెగా ప్రాజెక్టు దిగువ నదీ పరివాహక దేశాలను ప్రభావితం చేయదని, దశాబ్దాల తరబడి అధ్యయనాల ద్వారా వాటి భద్రత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సరి చేయడమైందని మావో నింగ్ స్పష్టం చేశారు, 137 బిలియన్ డాలర్ల ప్రాజెక్టును టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దు పొడుగునా పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద డ్యామ్ ప్రభావం పల్లపు ప్రాంతాలపై పడదని ఆమె చెప్పారు. ఆ డ్యామ్‌ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నియంత్రణ కు చైనా ఉపయోగించుకోవచ్చు. చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్‌హువా వార్తా సంస్థ ఉటంకించిన అధికార ప్రకటన ప్రకారం, తుదకు 2024 డిసెంబర్ 25న అన్ని సందేహాలను పరిహరిస్తూ వెలువరించింది. ఇప్పుడు భారత్ అభ్యంతరం చెప్పడంతో అంతగా భయపడాల్సిన అవసరం లేదని అంటోంది. సీమాంతర నదుల అభివృద్ధి పట్ల చైనా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటున్నట్లు, టిబెట్‌లో జలవిద్యుత్ అభివృద్ధిపై దశాబ్దాల పాటు అధ్యయనం చేసినట్లు, ప్రాజెక్టు భద్రతకు, పర్యావరణ, వాతావరణ పరిరక్షణకు సముచిత చర్యలు తీసుకున్నట్లు మావో నింగ్ చెబుతున్నా నమ్మశక్యంగా లేవు. భారత సరిహద్దుకు సమీపంగా టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ యుఎస్ డాలర్లు విలువ చేసే భూగ్రహంపై అతిపెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టుగా పేర్కొంటున్న ప్రపంచంలోనే ప్రతిపాదిత అతిపెద్ద డ్యామ్ నదీ పరివాహక దేశాలు భారత్, బంగ్లాదేశ్‌లలో ఆందోళనలు కలిగిస్తోంది. డ్యామ్‌పై మొత్తం పెట్టుబడి ఒక ట్రిలియన్ యువాన్లు (137 బిలియన్ డాలర్లు) దాటిపోగలదు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పరిగణిస్తున్న చైనా సొంత త్రీ గార్జెస్ డ్యామ్ సహా ఈ గ్రహంపై ఏ ఇతర ఒక్క మౌలికవసతుల ప్రాజెక్టు ఖర్చును మరుగుజ్జును చేస్తుంది. హిమాలయ పర్వత ప్రాంతంలో ఒక భారీ లోయలో డ్యామ్‌ను నిర్మించడమన్నది పొరుగున ఉన్న మనపై జలయుద్ధ ట్యాంకును ఎక్కు పెట్టడమే. కైలాస శిఖరం నుంచి టిబెట్ మీదుగా భారత్, బంగ్లాదేశ్‌లకు పేర్ల మార్పుతో ప్రవహిస్తున్న నదిపై మెగా డ్యామ్‌ల నిర్మాణం గురించి పోటాపోటీగా వ్యవహరిస్తున్నా రెండు దేశాలు సీమాంతర నదులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు 2006లో నిపుణుల స్థాయి యంత్రాంగం ను ఏర్పాటు చేశాయి. దాని కింద వరద కాలాల్లో బ్రహ్మపుత్ర నది, స్లటెజ్ నదికి సంబంధించి జలప్రవాహ సమాచారాన్ని భారత్‌కు చైనా అందజేస్తున్నది. సరిహద్దు అంశానికి సంబంధించి భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు ఎన్ఎస్ఎ అజిత్ దోవల్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి మధ్య డిసెంబర్ 18న బీజింగ్‌లో జరిగిన చర్చల్లో సీమాంతర నదుల డేటా పంచుకోవడమైంది. సీమాంతర దేశాలపై దూకుడుగా వ్యవహరించేందుకు తన డ్యామ్‌లను ఉపయోగించుకుంటున్న చరిత్ర చైనాది. ఏడాది పొడుగునా వర్షపాతంలో గణనీయమైన పెరుగుదల ఉన్నది. జూలై, సెప్టెంబర్ మధ్య గరిష్ఠంగా ఉంటుంది. బ్రహ్మపుత్ర నది రెండు అధిక నీటిమట్టం సీజన్‌లను చూస్తుంటుంది. ఈ క్రమంలో బ్రహ్మపుత్ర ద్వారా నీటిని ఒక్కసారిగా వదిలితే అది భారత్‌ను ముంచెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళన వస్తోంది. దీంతో దీనిపై భారత్ గట్టిగానే వ్యతిరేకిస్తున్నా..అడ్డుకోవడమే మంచిది.

కేబినేట్ అనుమతులు లేకుండా భారీగా నగదు బదిలీ

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ ఆదేశాలతోనే చెల్లింపులు జరిగాయని అంటున్నారని, చెల్లింపులతో ఎవరు లబ్ది పొందారో తెలియాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు తగిన సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై ఏసీబీ ఆధారాలు సేకరించాలని, ఫార్ములా ఈ-రేస్ కేసులో మేం ఇప్పుడే జోక్యం చేసుకోమని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఈ-రేస్ వ్యవహారంలో ఏం జరిగిందో దర్యాప్తులో తేలుతుందని, ఈ తీర్పు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌కు మాత్రమే వర్తిస్తుందని హైకోర్టు వెల్లడించింది.ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. 'అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. హెచ్ఎండీఏ ఖాతాలోని డబ్బును నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ఖజానాకు నష్టం చేకూర్చి ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలకు లబ్ది చేకూర్చారని అభియోగాలున్నాయి. ఆరోపణల మేరకు ఏసీబీ అధికారులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పురపాలక మంత్రిగా ఉన్న కేటీఆర్ హెచ్ఎండీఏ నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులకు మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బాధ్యుడిగా ఉండాలి. ఉత్తమ పరిపాలన అందించే బాధ్యత మంత్రులపైనే ఉంటుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఉత్తర్వులను హైకోర్టు ఉదహరించింది. కాగా.. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం వేగంగా పరిణామాలు మారిపోయాయి. హైకోర్టు తీర్పుపై ఓవైపు బీఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన నెలకొంది. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో కేటీఆర్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటిషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న విచారణకు రావాల్సిందిగా ఈడీ నోటీసుల్లో పేర్కొంది. ఈ క్రమంలో ఈడీ విచారణకు కేటీఆర్ హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. అటు హైకోర్టు తీర్పు తర్వాత ఏసీబీ అధికారులు సమావేశమయ్యారు. తీర్పు నేపథ్యంలో తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధికారులు చర్చించారు. సర్చ్ వారెంట్ కోసం కోర్టు నుంచి ఏసీబీ అనుమతి పొందింది. కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై సోదాలకు కోర్టు సర్చ్ వారెంట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏ క్షణంలోనైనా కేటీఆర్ ఇంటికి ఏసీబీ అధికారులు చేరుకోనున్నారు.

ప్రియాంకగాంధీపై బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు..

మొదటిపేజీ తరువాయి..

గాంధీ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ భవన్ ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున రావడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెద్దఎత్తున గాంధీ భవన్ వద్దకు చేరుకున్న కాషాయం కార్యకర్తలు అక్కడ ఉన్న ఫ్లెక్సీలను చింపివేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య పెద్దవత్తున ఘర్షణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బీజేపీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేశారు.

తెలంగాణలో బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి తీవ్ర రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడిని దురదృష్టకరంగా అభివర్ణిస్తూ, ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్నారు. దాడి అనంతరం, బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్‌ను ముట్టడించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కానీ పోలీసులు అప్రమత్తమై బీజేపీ శ్రేణులను అడ్డుకోవడంతో, గాంధీభవన్ వైపుగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో, బీజేపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేస్తుండగా, పోలీసులు వారిని నియంత్రించేందుకు లాఠీచార్జ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు, ఈ ఘటన తర్వాత బీజేపీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు చేరుకుని నిరసనలు వ్యక్తం చేసారు.

కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

- యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం
- తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం
- హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు
- ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి, ధర్మపురి
- బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన పిసిసి
- **ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్న మహేశ్‌కుమార్ గౌడ్**

హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి): భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. పోలీసులను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాలయంపై రాళ్లు విసిరారని, పోలీసులు ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజమని హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. భాజపా తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్లమీద తిరగలేరని హెచ్చరించారు. రోజు రోజుకూ కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ.. నిరాశతో భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజలు క్షమించరన్నారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలు, భౌతిక దాడులకు తావు లేదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. దాడిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదో తెలియదా? అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నానన్నారు. బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటున్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ వి చిల్లర చేష్టలు అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ.. కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలను బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, 'బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, మీ జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో' అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు? చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి.

కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది,' అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు. బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిపైన టీపీసీసీ సీరియస్‌గా స్పందించింది. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేపట్టడం అవసరం అయినా, రాజకీయ పార్టీ కార్యాలయంపై దాడికి వెళ్లడం సరైంది కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రియాంక గాంధీపై బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, యూత్ కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదని ఆయన అన్నారు. యూత్ నేతలను పిలిచి వారిని మందలించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. బీజేపీ నేతలు కూడా ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. బీజేపీ నేతల తీరును తీవ్రంగా ఖండిస్తున్నా అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య సంస్కృతి కాపాడాలని, శాంతి భద్రతల విషయంలో బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని కూడా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో దాడులు పద్ధతి కాదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మా ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్‌ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.

కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు

బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు హైకోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి..

ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపు

ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా పొంచి ఉన్న ప్రమాదం

బెల్లంపల్లి, జనవరి 07(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో త్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ లో ఎంపీపీఎస్ ఎం.వి.కె 5 పాఠశాల ఆవరణలో విద్యుత్ ట్రాన్స్

ఫార్మర్ ప్రమాదభరితంగా ఉంది, ట్రాన్స్ ఫార్మర్ కు రక్షణ కవచం ఏర్పాటు చేయాల్సి ఉన్న సంబంధిత అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు, దీంతో ట్రాన్స్ ఫార్మర్ పాఠశాల ప్రాంగణంలో ఉంది పిల్లలకు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు ప్రమాదం జరుగుతే గాని పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్పందించి ట్రాన్స్ ఫార్మర్ కు రక్షణ కవచాలు ఏర్పాటు చేసి ట్రాన్స్ ఫార్మర్ సురక్షితమైన ప్రదేశంలో ఉంచి కంచె ఏర్పాటు చేయాలని ఎంపీపీఎస్ పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ కోరుతున్నారు.

శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గాదేవి ఆలయానికి భారీగా విరాళాలు

నస్పూర్, జనవరి 7 (తెలంగాణ పత్రిక):
మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిరికే ఆవరణంలో ఉన్న

శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి ముందు నిర్మిస్తున్న ఆలయం మండప నిర్మాణానికి జక్కుల సర్వేశం కీర్తిశేషులు నిర్మల జ్ఞాపకార్థం 10116/- రూపాయలు, ముక్త లత - మహేష్ దంపతులు 10116/- రూపాయలు ఆలయ కమిటీ సమక్షంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, ట్రెజరర్ కుందారపు రమేష్, ఉపాధ్యక్షులు కట్కూరి రవీందర్, కుందారపు రాములు, కార్యవర్గ సభ్యులు కుడికాల రమేష్, ముఖ్య సలహాదారు గుండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ .... శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తోడుపడవలసిందిగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

బెజ్జూర్ జనవరి7(ప్రజాజ్యోతి) మండలంలోని గబ్బాయి గ్రామంలో కోరేత ప్రకాష్ పురుగుల

మందు సేవించి మృతి చేందాడు . ఎస్సై ప్రవీణ్ కుమార్ తలిపిన ప్రకారం వివారాలోకి వేళ్తే కోరేతప్రకాష్ అందులగూడ గ్రామానికి చేందినా వాడు.గబ్బాయి గ్రామానికి చెందినలలిత విరి ఇద్దరికీ 13సంవత్సారాల క్రితం వివాహం అయ్యింది.ఒక కూతురు జన్మించింది.గత మూడు సంవత్సరాల నుండి విరిమద్య గోడవాలు రావాడంతో బార్య ప్రవర్తనా మరకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించడంతో గమనించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరిలించగా మృతి చేందినట్లు ఎస్సై తేలిపారు. కుటింబికులు ఇచ్చిన పిర్యాదు మేరకుకేసు నమేదు చేసి దార్యాప్తు చేస్తున్నాట్లు తేలిపారు.

కిష్టాపూర్ జడ్పీ కి ఉత్తమ పాఠశాల అవార్డు అందజేత

జన్నారం జనవరి 7 (ప్రజా జ్యోతి న్యూస్)
జన్నారం మన్యూస్(ని కిష్టాపూర్ జడ్పీ పాఠశాలకు జిల్లా ఉత్తమ పాఠశాల అవార్డు లభించింది. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గుండా రాజన్న, ఉపాధ్యాయులు డి. కమలాకర్, మురళికి విద్యా పరిశోధన సంస్థ డైరెక్టర్ రాధారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి నర్సమ్మ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ప్రత్యేక బోధన అందించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఉత్తమ పాఠశాల అవార్డు లభించింది.

ప్రభుత్వ బాలికల గృహంలో బాలికకు ఆశ్రయం

నస్పూర్, జనవరి 7 (ప్రజాజ్యోతి):
జిల్లా బాలల రక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది బృందం మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో కాపాడిన 8 సంవత్సరాల బాలికకు ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం కల్పించడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం జనవరి 15వ తేదీన మంచిర్యాల రైల్వేస్టేషన్ సమీపంలో 8 సంవత్సరాల బాలిక కాజల్ ను రెస్క్యూ చేయడం జరిగిందని, బాలల పరిరక్షణ సమితి ముందు బాలికను హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం అందించి సంరక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. అప్పటినుండి ఈ బాలికకు సంబంధించి ఎవరు రాలేదని, ఈ బాలికకు సంబంధించి ఎవరైనా ఉన్నట్లయితే తగిన ఆధారాలతో జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్ / నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, వివరాలకు 8886592786, 9441506519, 9908541697 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

పాఠశాలలో ఎన్నికల ప్రచారాన్ని అనుమతించొద్దు

- ప్రభుత్వ నిబంధనలు పట్టించని పాఠశాలల అనుమతులు రద్దు చేయాలి
- ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్,

నస్పూర్, జనవరి 7 (ప్రజాజ్యోతి):
కొందరు ఎమ్ఎల్సీ ఆశావహుల అభ్యర్థులు జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో పాఠశాల సమయంలోనే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ పాఠశాల యొక్క సామరస్యాన్ని పాడుచేస్తున్నారని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి ఎన్ఎస్ఎఫ్ పక్షాన వినతిపత్రాన్ని అందించి మాట్లాడుతూ, గత కొన్ని రోజుల నుండి కొందరు ఎమ్ఎల్సీ అభ్యర్థి ఆశావహులు పాఠశాల సమయాలలో కొన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులతో పాఠశాలల సమయంలోనే తమ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని, కనీసం ఎన్నికల నోటిఫికేషన్ కూడా రాకుండానే ఇలా పాఠశాల సమయాలలో ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు విద్యను అందించే దేవాలయం లాంటి పాఠశాలల్లో ఇలా తమ యొక్క ప్రచారాన్ని నిర్వహించడం, వారికి యాజమాన్యాలు సహకరించడం కూడా ముమ్మాటికీ తప్పేనాని తెలిపారు. డిఈఓ జిలాల్లోని అన్ని పాఠశాలలకు వాటి సమయాలలో, పాఠశాలల్లో ప్రలోభాలకు గురిచేసే ప్రచారాలను నిర్వహించకుండా ఆదేశాలను ఇవ్వాలని, ఇలా చేస్తున్న పాఠశాలలపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన కనీస వసతులు కూడా లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారని విద్యాశాఖ అధికారులు కూడా కొందరు ఇలాంటి యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని తెలిపారు. కనీస అవసరాలను కూడా పాఠశాలలో అందించకుండా ధనార్జనే ధ్యేయంగా పాఠశాలలను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ లోని కొందరు అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు

కొమ్ముకాస్తున్నట్టు నిర్ధారణ అవుతుందని, నిజంగా విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు న్యాయం చేయాలనుకుంటే ఇలాంటి పాఠశాలల యొక్క అనుమతులను వెంటనే రద్దు చేసి తమ నిబద్ధతను నిరూపించుకోవాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం

బెల్లంపల్లి, జనవరి 07(ప్రజాజ్యోతి):
బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం

సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి,జేరిపోతుల చంద్రకళ జక్కం తిరుపతి, డి మధుకర్ సేవకులు ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి, కాడపాక మహేందర్ ఇప్ప వెంకటేష్, కొండ శ్రీధర్, మరియు దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో చైనా మంజా నిషేదం

నిబంధనలకు విరుద్ధంగా చ్కెనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు...

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో తనిఖీలు

జిల్లా ఎస్పీ డా జి జానకి షర్మిళ

నిర్మల్ టౌన్ డిసెంబర్,7(ప్రజాజ్యోతి)
రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, న్కెలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చ్కెనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడం తో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , చ్కెనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. విక్రయించిన మాంజా తో ఎదైనా ప్రమాదం జరిగినట్లయితే విక్రయ దారులు కూడా అట్టి కేసుకు బాధ్యత వహించాల్సి ఉంటుందని.ఎవరైనా ఈ సూచనలకు విరుద్ధంగా చైనా మంజా నిలువచేసిన, అమ్మిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని,ఎవ్వరి వద్దనైనా అట్టి చైనా మాంజా ఉన్నట్లయితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే ఎవరైనా చ్కెనా మాంజా విక్రయిస్తున్న దయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.జిల్లా పరిదిలో అన్ని చోట్ల తనిఖీలు ప్రారంభం అయ్యాయని, ఎవరి షాపు లో ఉన్నట్లయితే అట్టి యజమాని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో అప్ప చెప్పాలని తెలిపారు

దన్నూర్ బి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

బోథ్, జనవరి 7 (ప్రజా జ్యోతి):
బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలతో ముచ్చటించారు. బీఆర్ఎస్ నాయకులు జక్క బాపురెడ్డి నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి బాపురెడ్డి కుటుంబ సభ్యులు సన్మానించారు.

అనంతరం గ్రామంలోని ఎలేటి జైపాల్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని దామెర్ల రాజేశ్వర్ రెడ్డి మార సుధాకర్ రెడ్డి కాలికి దెబ్బ తగిలి అనారోగ్యం పాలైన కారణంగా ఈ క్రమంలో పలువురిని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి భాష్యం హైస్కూల్ విద్యార్థి కె దర్శన్ ఎంపిక

నిర్మల్ టౌన్ డిసెంబర్,7(ప్రజాజ్యోతి):
నిర్మల్ పట్టణంలోని ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పైర్

కాంపిటీషన్ లో పాల్గొని రాష్ట్రస్థాయికి నిర్మల్ భాష్యం హై స్కూల్ కు చెందిన విద్యార్థి కె.దర్శన్(9వ తరగతి) ఎంపికయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ తెలిపారు. ఎంపికైనందుకు పాఠశాల ప్రెసిడెంట్ పూండ్రు సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ ప్రియాకపిల్, కరస్పాండెంట్ కౌశిక్ హర్షం, నిఖిల్ వ్యక్తం చేశారు, సోమవారం రోజు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారని. భాష్యం పాఠశాల యాజమాన్యం అత్యంత ప్రతిభ కనబర్చాలని ఆశీస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

వాహన తనిఖీలు చేపట్టిన మాదారం ఎస్ఐ సౌజన్య

బెల్లంపల్లి, జనవరి 06(ప్రజాజ్యోతి):
మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లోని రేపల్లెవాడ రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీ చేశారు మాదారం ఎస్సై సౌజన్య ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేసి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు, ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడప రాదని ద్విచక వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పరిమితికి మించి ఎక్కువమందిని ఆటోలో ఎక్కించరాదని వాహనదారులకు సూచించారు ,ఈ తనిఖీల్లో ఎస్సై తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

నాసిరకం.. నాణ్యత లోపం

ప్రభుత్వ సొమ్మును దోచిపెడుతున్న స్థానిక రాజకీయ నాయకుల బినామీ బిచ్చగాళ్ళు

కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జనవరి 07 ప్రజా జ్యోతి
ప్రభుత్వ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సింది పోయి ప్రభుత్వ సొమ్మును సదరు కాంట్రాక్టర్లకు అప్పనంగా జిల్లా కేంద్రంలో

దోచుపెడుతున్న స్థానిక రాజకీయ నాయకుల బినామీ బిచ్చగాళ్ళు స్థానిక రాజకీయ నాయకుల పేర్లు చెప్పి అందిన కాడికి దోచుకుంటున్న వైనం కొమరం భీం జిల్లా కేంద్రంలో గల రహదారుల పనులలో ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించని సదరు కాంట్రాక్టర్ కు స్థానికంగా అక్రమంగా అక్రిడేషన్ కార్డులు పొంది అవినీతిపరులకు అండగా ఉంటూ అవినీతిని ప్రోత్సహిస్తున్న వారిపై చట్టపర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇందుకు సంబంధించిన జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సదరు కాంట్రాక్టర్లు వారికి నచ్చిన రీతిలో పనులు చేపడుతూ నాసిరకం నాణ్యత లోపంతో ప్రభుత్వ పనులు చేపడుతూ ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నా చూచి చూడనట్లు వేవరిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు చేపడుతూ జిల్లా కేంద్రంలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది సదరు కాంట్రాక్టర్ రాజకీయ నాయకులకు పర్సంటేజ్ లు ముడుపులు చెల్లిస్తూ పనులు చేపడుతున్నరన్న ఆరోపణలు లేకపోలే ఇందుకు సంబంధించిన శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం ప్రభుత్వ సొమ్మును ఏం చెక్క అప్పనంగా మింగేస్తున్న సదరు కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి

నార్నూర్ జనవరి 07(ప్రజా జ్యోతి):
నార్నూరు, గాదిగూడ మండలంలోని 96 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల

చంద్రశేఖర రావు పేదింటి ఆడబిడ్డ కానుకగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం కళ్యాణ లక్ష్మి పథకం అని గుర్తు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ శ్యాం నాయక్ మాజీ ఎంపీపీ మోతుబాయ్ మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్ విష్ణు రూఫ్ దేవ్ సురేష్, లోకండే దేవరావు హనుమంతరావు తాసిల్దార్ జాడ లింగన్న ఎంపీడీవో జవహర్లాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె విరమణ

నిర్మల్ టౌన్ డిసెంబర్,7(ప్రజాజ్యోతి):
నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో గత 29 రోజులుగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె మంగళవారం విరమించి విధుల్లో చేరుతున్నట్లు సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భూసారపు గంగాధర్ తెలిపారు ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించి ఆర్థికేతర విషయాలకు నెల రోజులు ఆర్థికపరమైన విషయాల పరిష్కారానికి మూడు నెలల సమయం

కోరినందున ప్రభుత్వంపై నమ్మకంతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గాంధారి రాజా రత్నం, ఠాకూర్ గజేందర్, అవధూత్ నరేష్, గంగాధర్, కండేల రాము, కప్ప సుధాకర్, నరేష్, ముత్యం, సాయినాథ్, రవి, నర్సయ్య, పొచ్చన్న, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపం, రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి

నార్నూర్ జనవరి 07(ప్రజా జ్యోతి)
మండలంలోని నాగల్ కొండ గ్రామంలో కళ్యాణ మండపం మరియు రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు గత ప్రభుత్వంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చెప్పటిన ఘనత కేసీఆర్ ది అని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజవర్గం ఇంచార్జ్ శ్యాం నాయక్ మాజీ ఎంపీపీ మోతు ఖోక్స్ చైర్మన్ సురేష్ మాజీ ఎంపిటిసి కళావతి ఉత్తం వసంతరావు తదితరులు పాల్గొన్నారు

మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నాగర్ కర్నూల్, జనవరి 7(ప్రజా జ్యోతి ప్రతినిధి):
నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ మండలం వనపట్ల యు పి ఎస్.స్కూల్ నందు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి శుద్ధి కేంద్రాన్ని

మంగళవారం రోజు నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అయినా రాజేష్ రెడ్డి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ముజీబ్,పాఠశాల హెడమాస్టర్ చంద్ర మోహన్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమణ రావు,మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం కురుమయ్య, ఎంపీడీవో కోటేశ్వర్ గ్రామ పెద్దలు, బచ్చి రెడ్డి మన్నెపు రెడ్డి, సత్య షీలా రెడ్డి గ్రామ ప్రజలు ఈ ప్రారంభిస్తవానికి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

అడ్డాకుల, జనవరి 7 (ప్రజా జ్యోతి)
అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామానికి చెందిన వట్టెం పోచన్న అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్

నాయకులు, జిల్లా మాజీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతుని కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చాకలి రాకేష్, బుడ్డన్న యాదవ్, వట్టెం బుడ్డ రాములు యాదవ్, వట్టెం గోపి యాదవ్, నాగన్న యాదవ్, కులపేద్దలు పాల్గొన్నారు.

ఆర్కియోలాజికల్ మ్యూజియంకొండను సందర్శించిన ఎమ్మెల్యే

ప్రపంచంలోనే రెండో ఆర్కలాజికల్ ఐలాండ్ మ్యూజియం అయిన నాగార్జున కొండ

నాగర్ కర్నూల్ జనవరి 7(ప్రజా జ్యోతి ప్రతినిధి)
నాగార్జునసాగర్ బుధవనం సందర్శనలో భాగంగా మంగళవారం ఆర్కియోలాజికల్

మ్యూజియం నాగర్జున కొండను అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సందర్శించడం జరిగింది. నాగార్జున కొండ మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కి స్వాగతం పలికిన అనంతరం మ్యూజియంలోని బౌద్ధ శిల్పాలు, శాసనాలు ,పురావస్తు వస్తువుల గురించి, ఇక్ష్వాకుల కాలంలో శ్రీ పర్వత –విజయపురిగా పిలువబడిన నాగార్జున కొండ చారిత్రక విశేషాలను ఎమ్మెల్యే వంశీకృష్ణకు నాగార్జునకొండ మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ ఆ ప్రాంత విశిష్టతలను చారిత్రక విశిష్టతలను క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ఆర్కియో లాజికల్ మ్యూజియం నాగార్జున్ కుండాని సందర్శించడం చాలా గొప్ప అనుభూతిగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఐలాండ్ మ్యూజియం అయిన నాగార్జున కొండా గురించి మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ క్లుప్తంగా వివరించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, వెంకట్ రెడ్డి, ఖడ్గం రఘురాం హుస్సేన్ నాయకులు స్వాములు తత్తర్లు పాల్గొన్నారు.

బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య సీపీఐ ఎంఎల్ లో చేరిక

గద్వాల(ప్రజాజ్యోతి) జనవరి 07:
బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీలో చేరడం జరిగింది. ఈ విషయాన్ని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు జమ్మిచేడు కార్తీక్,హలీమ్ పాషాలు ఒక ప్రకటనలో తెలిపారు. మరియు వారు మాట్లాడుతూ..దానయ్య గత కొన్నిసంవత్సరాలుగా బహుజనసేనలో పనిచేస్తున్నాడని చెప్పారు దేశంలో,రాష్ట్రంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మిస్తూ ముందుకు సాగుతుందని అసమానతలకు తావులేని నూతన సమాజ నిర్మాణంకోసం పోరాడుతున్న ఈ పోరాటాలను చూసి అనేక మందిపార్టీలోచేరుతున్నారని,అందులోభాగంగానే జోగులాంబ గద్వాల జిల్లా లో సీనియర్ బహుజన సేన అధ్యక్షునిగా కొనసాగుతున్న దానయ్య సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీలో చేరడం జరిగిందని కార్తీక్,హలీమ్ పాషాలు తెలిపారు. కార్యక్రమంలో గంజిపేట కోళ్ల అంజి,కొండాపురం నరసింహ,తిమ్మప్ప, దేవన్న,బుడ్డన్న, గోవిందు, రాముడు,తిమ్మన్న,వీరన్న ఉండవల్లి పరుశురాం, తదితరులు పాలుగోన్నారు.

చెంచు పెంటల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

చెంచుల ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక, విద్యా స్వావలంబనకు ప్రత్యేక చర్యలు

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జనవరి 7(ప్రజా జ్యోతి ప్రతినిధి)
మంగళవారం హైదరాబాద్ రాజభవన్ నుండి గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్ కి వివరించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నల్లమల ప్రాంత చెంచు పెంటల్లో నివసించే చెంచుల జీవన స్థితిగతులు, ఆర్థిక జీవన విధానంలో సమూల మార్పులను తీసుకురావడానికి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న చెంచుపెంట గ్రామాల చెంచు ప్రజలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అవసరమైన వనరులను సమకూరుస్తూ ఆర్థికంగా, విద్యాపరంగా వారి కుటుంబాలను మెరుగుపరిచేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.
2022లో నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూర్ మండలంలోని అప్పాపూర్ పెంట గ్రామపంచాయతీ పరిధిలో గల ఎనిమిది చెంచుపెంటలు రాంపూర్ పెంట, అప్పపూర్ పెంట, బౌరాపూర్, మల్లాయపల్లి, పుల్లయ్యపల్లి, మేడిమల్కల, సంగిడి, గుండాల. పెంటలను గవర్నర్ దత్తత తీసుకోవడం జరిగిందని,ఈ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నట్లు తెలిపారు. ప్రధానంగా సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు.చెంచు పెంటలలోని బాల బాలికల కొరకు అంగన్వాడి కేంద్రాల మరమ్మత్తులతో పాటు పాఠశాలల అభివృద్ధి చేపట్టామని విద్యా ప్రాధాన్యత దృష్ట్యా మొబైల్ స్కూల్ ఏర్పాటు చేశామని వివరించారు. చెంచు ప్రజల వ్యవసాయ అవసరాల కోసం రోడ్డు మార్గాలను అభివృద్ధి చేశామని, చెక్ డ్యామ్ నిర్మాణాల ద్వారా నీటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు, రాంపూర్ పెంటలో బావి నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. ఆర్థిక అభివృద్ధి కోసం పశుసంపద , పెరటి కోళ్లపెంపకం, అడవి ఉత్పత్తులైనా, తేనె ఔషధ

మొక్కలు, తదితర వాటి కొరకు కిరాణా కొట్ల నిర్వహణ వంటి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా చెంచు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు చెంచు ప్రజల సంక్షేమానికి దోహదపడతాయని, మరిన్ని పథకాలు అమలు చేసేందుకు కృషి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ కి తెలియజేశారు.

గ్రామాలలో ప్రజలు సోదర భావంతో మెలగాలి:సీఐ టంగుటూరి శ్రీను

గద్వాల జనవరి 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):
గ్రామాలలో ప్రజలు సోదర భావంతో మెలిగి శాంతి సామరస్యానికి కృషి చేయాలని గద్వాల సీఐ టంగుటూరి శ్రీను అన్నారు. మల్దకల్ మండలంలోని అమరవాయి,బిజ్వారం గ్రామాలలో మంగళవారం ఎస్ఐ నందికర్ తో పాటు పర్యటించి గ్రామాలలో శాంతి సామరస్యాలకు ప్రజలు కృషి చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రజలందరూ సోదర భావంతో మెలగాలన్నారు.ఏవైనా సమస్యలుంటే ముందుగానే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.గ్రామాలలో యువకులు గంజాయి తదితర మత్తుపదార్థాల వ్యసనం ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు కోడిపందాలు పేకాట డ్రగ్స్ తదితర వినియోగాలపై తమకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాలలో చిన్న చిన్న తగాదాలు వస్తే గ్రామాలలో పరిష్కరించుకోవచ్చని లేని పక్షంలో మా సహకారం ఉంటుందన్నారు.ప్రతి

ఒక్కరూ హెల్మెట్ వాడాలని హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిగే ప్రమాదాలకు వారి కుటుంబం ఎంతో నష్టపోతుందన్నారు. రైతులు వ్యవసాయ పొలాలలో వాడిన క్రిమిసంహారక మందులను మిగిలిన పక్షంలో వాటిని అక్కడే పారబోయాలని దానిని ముందు వాడతాం అని స్టాక్ పెట్టుకో రాదని తెలిపారు.
క్షణికా వేశాలకు లోనై మిగిలిన క్రిమిసంహారక మందులు తాగి అనేకమంది ప్రాణాలు కోల్పోయారని సీఐ తెలిపారు. గ్రామాలలో శాంతి సామరస్యం ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎస్సై నందికర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో గ్రామాలలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం లేదని అన్నారు. ఎలాంటి సమస్యలున్న తమ శాఖపరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎస్సై తెలిపారు. మాజీ ఎంపీపీ రాజారెడ్డి మాట్లాడుతూ,గతంలో ఎలాంటి సమస్యలు లేవని ప్రస్తుతం కొన్ని కొన్ని సమస్యలు వస్తున్నా వాటిని గ్రామంలోని పరిష్కరించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్య రెడ్డి, పోలీసు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదివాసి గిరిజన చెంచు రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు

ఆహార భద్రతతో పాటు అధిక ఆదాయాన్నిచే పంటల సాగుకు ప్రోత్సహిస్తున్నారు కోనేరు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ పెద్దులయ్య

నాగర్ కర్నూల్ జనవరి 7(ప్రజా జ్యోతి ప్రతినిధి)
ఆదివాసి గిరిజన చెంచు రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు

చూపకుండా ఆహార భద్రతతో పాటు అధిక ఆదాయాన్నిచే పంటల సాగుకు ప్రోత్సహిస్తున్నామని కోనేరు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ పెద్దులయ్య అన్నారు.అచంపేట, అమ్రాబాద్, బల్మూర్ మరియు లింగాల మండలాల పరిధిలోని గ్రామాల చెంచు రైతులను క్షేత్ర పర్యటన కొరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నందు తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల పంటలను సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందుతున్న రైతులతో ముఖాముఖి మాట్లాడించడంతోపాటు ఆహార ధాన్యాల పంటల సాగు విధానంలో మెలకువల గురించి

తగు సలహాలు సూచనలు ఇప్పించడం జరిగింది. ముఖ్యంగా వర్షాధార పంటలైన చిరుధాన్యాలు, కూరగాయలు, పప్పు ధాన్యాలు మరియు పండ్ల తోటల సాగు విధానం గురించి పరిశీలించారు. ఒకే రకమైన పంట సాగు విధానానికి స్వస్తి పలికి ఉన్న కొద్దిపాటి విస్తీర్ణంలో వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులకు వివరించారు. ఈ పర్యటనలో సంస్థ కోఆర్డినేటర్ ప్రవీణ్, ఎల్లేష్, నరసింహ మాచారం గ్రామ మాజీ సర్పంచ్ పెద్దిరాజు వివిధ గ్రామాల నుండి 30మంది రైతులు పాల్గొన్నారు.

పరిశ్రమల శాఖకు దరఖాస్తు చేసుకున్న గడువులోపు అనుమతులు ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి07:
నారాయణపేటనజిల్లా పరిశ్రమల శాఖకు దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత గడువులోపు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్

సిక్తా పట్నాయక్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన టీజీ ఐ పాస్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. నెల నెలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.చివరగా టీజీ ఐపాస్ సమావేశం ఎప్పుడు జరిగిందని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు.సమావేశపు ఎజెండాలోని వివిధ అంశాల గురించి పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్ కలెక్టర్ కు వివరించారు.టీజీ ఐపాస్ కింద గత నవంబరు 7 వ తేదీ నుంచి ఈ నెల 6 వరకు పరిశ్రమల కై 14 అనుమతుల కోసం సంబంధిత శాఖలలో దరఖాస్తు చేసుకోగా వాటిలో 9 అనుమతులు మంజూరయ్యాయని, 2 ప్రాసెస్ లో ఉన్నాయనీ,ఒకటి తిరస్కరించబడిందని,మిగతా 2 అభ్యంతరాలు ఉన్నాయని జీ.ఎం.తెలిపారు.అలాగే టీ ఫ్రైడ్ పథకం కింద ఎస్సీ,ఎస్టీ లకు చెందిన 17 దరఖాస్తుదారులకు సబ్సిడీ

మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో మేఘా గాంధీ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్, ఐ పీ వో నర్సింగ్ రావు,ఎస్సీ కార్పొరేషన్ ఈ. డీ.అబ్దుల్ ఖలీల్,లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారి,సబ్ రిజిస్ట్రార్ రామ్ జీ, భూగర్భ జల శాఖ సీనియర్ అసిస్టెంట్ చైతన్య కుమార్, అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ రెడ్డి, మైనింగ్ శాఖ ప్రతాప్ రెడ్డి,కమర్షియల్ టాక్స్ అధికారి తాజుద్దీన్,కార్మిక శాఖ అధికారి తిలక్, తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్స్‌ల ఆర్తనాదాలు వినిపించవా?

గద్వాల(ప్రజాజ్యోతి) జనవరి 07:
తెలంగాణ రాష్ట్రంలో గెస్ట్ లెక్చరర్స్ గా పనిచేస్తున్న 1940 మంది వేతనాలు గత ఐదు నెలలుగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వేతనాలు రాక వారి కుటుంబాలలో దసరా దీపావళి,క్రిస్మస్ పండుగలు కూడా చేయకపోవడంతో అసలు వారి కుటుంబాలలో పండగ అనేది అందరి ద్రాక్షగా మారింది. వీరు దినసరి కూలీలుగా సంవత్సరంలో 6 నెలలే పని చేస్తున్నారు.కానీ సంవత్సరం పొడవునా పనిచేసినా వీరికి కష్టానికి తగిన ప్రతిఫలం లేకుండా పోతుంది. అంతేగాక చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకు రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అందువల్ల వారి కుటుంబాలలో ఆర్థిక వ్యవస్థఅస్తవ్యస్తమయ్యింది.పాల బిల్లు,కరెంట్ బిల్లు,ఇంటికి

రాయి,పిల్లల ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న వీరికి ఎలాంటి ప్రయోజనం జరగడం లేదు.పైగా గత ప్రభుత్వం కన్నా ఘోరంగా ప్రస్తుత ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరు అత్యంతబాధాకరము.అతిథి అధ్యాపకుల పైన ఎలాంటి ప్రేమ చూపించకపోవడం శోచనీయం.కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో జీతాలు చెల్లించి దయనీయ స్థితిలో ఉన్న వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిథి అధ్యాపకులు అందరూ ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. ఈప్రజా ప్రభుత్వము చొరవ తీసుకొని సకాలంలో జీతాలు చెల్లించాలని గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ కన్వీనర్,గద్వాల జిల్లా అతిథి అధ్యాపకులు డి రాములు కోరుతున్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివేకానంద జీవిత అంశాలపై పోటీ పరీక్ష నిర్వహణ

పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతి 2025 రూ. ద్వితీయ బహుమతి 1025 రూ. అందచేత
దేశ పునర్నిర్మాణంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడమే ఏబీవీపీతో కలిసి నడవాలి: బి.కె.యస్ నాయకులు ప్రతాప్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 07 (ప్రజా జ్యోతి):
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని శ్రీ సత్యసాయి దేవాలయంలో విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర అనే అంశంపై పోటీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలో మఖ్తల్ పట్టణంలోని వివిధ పాఠశాలల నుండి 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్రెం నారాయణ,రఘు ప్రసన్న భట్,ప్రతాప్ రెడ్డి, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్

హాజరయ్యారు. అనంతరం ముఖ్య వక్త ముడుమాల్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత స్వామి వివేకానంద అని గుర్తుచేశారు . భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింపచేయడంలో, యువశక్తిని చైతన్యపరచడం లో వివేకానందుని కృషి అమూల్యం,అనితరసాధ్యమని, ఆయన ప్రవచనాలు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నాయని భవిష్యత్తులోనూ నింపుతాయని అన్నారు. వివేకానందుని స్ఫూర్తి బాటలో నడుస్తూ ఈ దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని కాపాడడం కోసం, విద్యార్థి శక్తిని జాగృతం చేస్తూ ఏబీవీపీ ముందుకు నడుస్తోందని అన్నారు. భారతీయతత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలిగేలా, వివేకానంద స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపేలా విద్యార్థులు పని చేయాలని, దేశ సంస్కృతి సాంప్రదాయం కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై యువతపై ఎంతగానో ఉందన్నారు అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలియజేశారు. అనంతరం పరీక్షలలో ప్రథమ స్థాయి పొందిన కేరళ స్కూల్ విద్యార్థిని సాత్విక కు 2025 రూపాయలు జ్ఞాపికను , ద్వితీయ బహుమతి పొందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చందన చరిత లక్ష్మీ కి 1025 రూపాయల బహుమతి జ్ఞాపిక అందచేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఏబీవీపీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు వంశి,వినయ్,నవీన్,సందీప్, నాని, నిహల్,శరణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి కృషిచేసిన ఎమ్మెల్యే కి రుణపడి ఉంటాం

మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

కల్వకుర్తి, జనవరి 7 (ప్రజా జ్యోతి)
గ్రామ అభివృద్ధికి కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి రుణపడి ఉంటామని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్న బిటి రోడ్డు కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో జిల్లెల్ల నుండి యంగంపల్లి వరకు 2కిలోమీటర్ల బీటి రోడ్ మంజూరు కావడం జరిగింది. బిటి రోడ్డును మంజూరు చేసినందుకు ఇరు గ్రామాల ప్రజల తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక సొసైటీలపై గిరిజనేతరులు పెత్తనంతో గిరిజనుల మధ్యలో చిచ్చు

* గిరిజనేతరుల పైకలిన చర్యలు తీసుకోవాలి
* ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ

మంగపేట, జనవరి 07(ప్రజా జ్యోతి): ములుగు ఏజెన్సీలో గిరిజన ఇసుక సొసైటీలపై పెత్తనం చేయడానికి గిరిజనుల మధ్యలో గొడవలు సృష్టిస్తున్నారు పేరుకు ఆదివాసి గిరిజన సొసైటీలు కానీ పెత్తనం మొత్తం గిరిజనేతరులదె రైజింగ్ కాంట్రాక్టర్ లు కూడా గిరిజనేతరుల కనుసైగలో పనిచేస్తున్నారు కానీ ట్రైబల్ సొసైటీ అధ్యక్షులు కార్యదర్శిలు సభ్యులకు అ ఊరుకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా రైజింగ్ కాంట్రాక్టర్లు ఇవ్వకుండా రాజకీయ అండతో పలుకుబడితో గిరిజనేతరులు అడ్డుకుంటున్నారు గిరిజన ప్రాంత ఖనిజ సంపదను అక్రమంగా దొసుకుంటూ అమాయక ఆదివాసి గిరిజనులకు మాయ మాటలు చెప్పి ఎవరైతే ఇబ్బందులు పెడుతున్నారా వారిపై కట్టిన చర్యలు తీసుకోవాలి లేని యెడల మా గిరిజన సొసైటీలకు ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు మరియు ప్రజా సంఘాల నాయకులు తోలేం నరసింహారావు పోదెం నాగేష్ అన్నెబోయిన సమ్మయ్య నల్లబోయిన లక్ష్మణ్ రావు తోలేం సుధాకర్ కొమరం రవి మారబోయిన గోవర్ధన్ పిట్టల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

మాకుల వేంకటేశ్వర సన్నిధిలో లక్ష తులసి అర్చన

మరిపెడ,జనవరి07(ప్రజాజ్యోతి) మహావిష్ణువుకు ప్రీతి పాత్రమైన ధనుర్మాసం పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రంలోని సుప్రసిద్ధమైన మాకుల శ్రీ వేంకటేశ్వర ఆలయంలో లక్ష తులసి దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు నల్లన్ చక్రవర్తుల లక్ష్మి నరసింహా చార్యులు,పఖాల రఘురాం శర్మ ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి రంగనాథులకు ప్రత్యేక పూజలు లక్ష పుష్ప,తులసి అర్చన చేశారు.అనంతరం భక్తులు సామూహిక విష్ణు సహస్ర నామ స్తోత్రం, సౌందర్య లహరి పారాయణం తో పాటు గోవిందా నామాలు,హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.కార్యక్రమంలో మరిపెడ తో పాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.నిష్కల్మషమైన మనస్సు తో కొలిచి కోరినంతనే భక్తి మాత్రం చేత స్వామి లో లీనమైన గోదాదేవి నేటి తరానికి మార్గదర్శి గా నిలిచిందని అర్చకులు తెలిపారు.

ఇరుముడి పేరుతో అయ్యప్ప మాలదారుల దగ్గర డబ్బులు వసూల్ చేస్తున్న ఆలయ కమిటీ....

వరంగల్ తూర్పు,జనవరి07ప్రజాజ్యోతి వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 34 డివిజన్ లో ఉన్న శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో అయ్యప్ప మాలదారులను పీడిస్తున్నారు ఆలయ కమిటీ సభ్యులు..ఇరుముడితో గుడిలోకి రావాలంటే 101/- కట్టాలిసిందేనని ఆలయం కమిటీ సభ్యులు హుకుం జారి చేశారని ఆవేదన చెందుతున్నారు అయ్యప్ప మాలదారులు...సుదూర ప్రాంతాల నుండి శబరిమలకు ట్రైన్లో వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు వరంగల్ లో ట్రెయిన్ లేట్ ఉండడంతో సేద తీరడం కోసం రైల్వే స్టేషన్ కి అతి సమీపంలో ఉన్న శివనగర్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలోకి వెళ్ళగా ముడుపులు చెల్లిస్తేనే ఇరుముడితో గుడిలోకి ప్రవేశం ఉంటుందని ఏకంగా గుడి ఎంట్రెన్స్ లో ఒక్కో అయ్యప్ప స్వామి ఇరుముడి కట్టుకుంటే 101 రూపాయలు అని స్టికర్ అతికయ్యడం చర్చంశనీయంగా మారింది...దేవుడి గుడిలో సేద తీరడానికి కూడా డబ్బులు వసూల్ చేయడం ఏంటని అయ్యప్ప భక్తులతో పాటు స్థానిక ప్రజలు కూడా ఆలయ కమిటీ సభ్యులపైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్

రాయపర్తి, జనవరి 7, ప్రజా జ్యోతి. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు రంగు వేణు తండ్రి రంగు ఎల్లగౌడ్ మంగళవారం అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్రలో పాల్గొని, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,భాషబోయిన సుధాకర్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- తహసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఎం ధర్నా

మరిపెడ,జనవరి07(ప్రజాజ్యోతి) మరిపెడ మండలంలో కార్మికులు రైతులు నిరుపేదలు మధ్యతరగతి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మరిపెడ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి వీరయ్యమాట్లాడుతూఉల్లేపల్లి, వీరారం, తాళ్లపుకల్,గ్రామాల్లో 1992 భూ సీలింగ్ మిగులు భూములు చట్టం కింద దళితులకు పట్టాలిచ్చి నేటికీ వీరారం లో భూములు చూపించలేదు, ఊల్లేపల్లి, తాళ్ళాకల్, గ్రామాల్లో దళితులకు పట్టాలిచ్చారు కానీ భూమి చూపించలేదు పట్టాదారు పాసు పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడంతో రైతుబంధు రైతు,బీమా,నేటికీ వారికి రావడం లేదు గత పది సంవత్సరాల నుండి నేటికీ రేషన్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు, గుండెపూడి,ఆనేపురం,రాంపురం, చిల్లంచర్ల, విస్సంపల్లి,గ్రామాల్లో ఆర్టీసీ బస్సులు పునరుద్దించాలని వారు డిమాండ్ చేశారు,తానంచర్ల ఆయకట్టు రిపేరు చేయించాలి ఎస్సారెస్పీ కాలువల్లో వాటర్ ను విడుదల చేయాలి ఊల్లేపల్లి నుండి మన్నెగూడెం హై పవర్ బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలి, బాలి ధర్మారం నుండి అదరసయిపేటకు వెళ్లే ఐ పవర్ బ్రిడ్జిని పునరుద్దించాలి, గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు వీధిలైట్లు తక్షణమే ఏర్పాటు చేయాలి వితంతు,వికలంగా వృద్ధాప్య పెన్షన్లు తక్షణమే 2000 నుండి 4000 వరకు పెంచి విడుదల చేయాలి, మత్స్యకార,గీత వృత్తి సంఘాలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలి, దీపం పథకం కింద జీరో కరెంట్ బిల్లును అమలు చేయాలి ప్రభుత్వమే ఇవ్వాలీ, గ్యాస్ సబ్సిడీ కింద 500 రూపాయలు ప్రభుత్వమే నేరుగా ఎకౌంట్లో వేయాలి మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో పేదల కట్టుకున్న ఇళ్లకు వెంటనే ఇంటి నెంబర్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు,రైతు బీమా రైతు బంధు తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బాణాల రాజన్న, జిన్నా లచ్చన్న,బోడపట్ల రాజశేఖర్,నలబోలు లక్ష్మిరెడ్డి, కందాల రమేష్,ఎల్లమ్మ, వెంకటమ్మ,నలబూరు లక్ష్మిరెడ్డి,షేక్ షరీఫ్,వడ్లకొండ ఉప్పలయ్య,ఓర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

జీఎంపీఎస్
క్యాలెండర్ ఆవిష్కరణ

తొర్రూరు, జనవరి 7 (ప్రజా జ్యోతి) గొల్ల కురుమలు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. మంగళవారం తొర్రూర్ మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సంఘం మండల గౌరవ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకన్న అధ్యక్షతన గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను విస్మరించకుండా ప్రోత్సాహం అందిస్తూ గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలని వారు కోరారు. గొల్ల కురుమలు ఉద్యోగ, వ్యాపార రంగాలతోపాటు రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నారని... రానున్న రోజుల్లో గొల్ల కురుమలు అన్ని రంగాలతో పాటు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎన్నికల ముందు ప్రభుత్వం గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల పంపిణీ చేస్తానని హామీ ఇచ్చింది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని ఆ హామీని వెంటనే అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గొర్రెలు మేకలకు నట్టల మందులు మరియు పశు వైద్యశాలలకు సరిపోను మందుల కోసం ప్రభుత్వం నిధులు పూర్తిస్థాయిలో కేటాయించాలని వారు ఈ సందర్భంగా కోరారు 50 సంవత్సరాల నిండిన గొల్ల కురుమలకు ప్రభుత్వం నుండి 5వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ మేనేజర్ నరసయ్య, సీనియర్ అడ్వకేట్ బొల్లం వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎద్దు ఐలయ్య, చేను రామకృష్ణ ,సర్వి నాగరాజు ,బసనబోయిన మహేష్, వల్లపు అశోక్, జమ్ముల శ్రీను, బొల్లు మురళి, బొమ్మరబోయిన రాజేష్, గజ్జి యాకయ్య, నాగలబోయిన అశోక్, సూరిబాబు, కుమార్, నూకల మని , చందు మల్లయ్య, సర్వీ రవి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి

* తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన,
* ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి.

రాయపర్తి, జనవరి 7, ప్రజా జ్యోతి. రాయపర్తి మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ ఆధ్వర్యంలో రాయపర్తి మండల తహసిల్దార్ కు కామారెడ్డి డిక్లరేషన్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఓబీసీ మోర్చా డిమాండ్స్ ని వినతి పత్ర రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్ర శ్రీనివాస్ రెడ్డి ఓ.బీ.సీ మోర్చా రాష్ట్ర నాయకులు చిన్నల వాస్ మాట్లాడుతూ కుల గణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే బీసీల రిజర్వేషన్లు పెంచుతామని మాట ఇచ్చి మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విధంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నా హామీని అమలు చేయాలనీ బిజేపి ఓలిసి మోర్చా డిమాండ్ చేస్తుంది అలాగే ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్ బిసి లకు కేటాయిస్తామన్న హామీ సైతం అమలు కాలేదు గత సంవత్సరం 20 వేల కోట్లు ఈ సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సమయంలో ప్రకటించాలని బిజెపి ఓలిసి మోర్చా డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు పరచ్చకుంటే బిజెపి ఓబిసి మోర్చా గ్రామ స్థాయి నుండి ఉద్యమం చేపట్టి బిసి లకు న్యాయం జరిగే వరకు పోరాటం జరుపుతామని తెలియపరుస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్, బీజేవైఎం నాయక

సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

యుఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం

మరిపెడ,జనవరి07(ప్రజాజ్యోతి) మరిపెడ మండల వ్యాప్తంగా యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సర్వే నిర్వహించడం జరిగిందని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు అన్నారు.సర్వే నిర్వహించిన అనంతరం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ప్రతిరోజు ఉదయం గంటన్నర పాటు లేటుగా ఉపాధ్యాయులు పాఠశాలకు వస్తున్నారు..సాయంత్రం గంటన్నర పాటు ముందుగా వెళుతున్నారు అని, లోకల్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయులు సొంత పనులకు చేసుకుంటున్నారు అని అన్నారు. విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కోసం కృషి చేయాలని యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీస్ లో ఎంఈఓ అనితాదేవికి వివిధ ప్రభుత్వ పాఠశాలలో సమయపాలన పాటించని ఉపాధ్యాయుల పేర్లను వారికి వివరించడం జరిగింది.మరిపెడ మండలంలో ఒక పాఠశాల ఉపాధ్యాయుడు ఉదయం లేటుగా రావడం వల్ల విద్యార్థులు గేటు దూకి స్కూల్ ఆవరణలోకి ప్రవేశించిన సందర్భంలో అక్కడికి యుఎస్ఎఫ్ఐ నాయకులు వెళ్లి విద్యార్థులని గేటు ఎందుకు దూకారు అని అడిగితే మా సారు రాలేదు లేటుగా వస్తారు. అందుకోసమే గేటు దూకాం అని విద్యార్థులు వివరణ ఇచ్చారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందినటువంటి విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో అభ్యసిస్తారు విద్యార్థులకు ఎలాంటి నష్టం జరిగిన పాఠశాల ఉపాధ్యాయులుబాధ్యత వహించాలని అన్నారు.విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని యుఎస్ఎఫ్ఐ అన్నారు. ఇలాంటి మళ్ళీ పునరత్వం అయితే ఆ పాఠశాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ మరిపెడ మండల నాయకులు యశ్వంత్, సందీప్ కుమార్, సన్నీ,అనిల్, కిరణ్,మోహన్,అభిలేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మాజీ ఎంపీ రమేశ్ బిదురిపై చర్యలు తీసుకోవాలి

-తాళ్ళపల్లి కృష్ణ గౌడ్

గార్ల,జనవరి 07 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు పార్లమెంటు సభ్యులు ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేశ్ బిదురి పై చర్యలు తీసుకోవాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు, స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం మాజీ జెడ్పిటిసి శ్రీమతి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ భారత దేశంలో స్త్రీ ని దేవుడిగా పూజించే సంస్కృతి లో పుట్టి తోటి అక్కచెల్లెళ్ల లాంటి మహిళలపైకాక ఒక జాతీయ నాయకులు పార్లమెంటు సభ్యురాలు అయిన ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బిజెపి వారికే చెందుతుందని ఇలాంటి వ్యాఖ్యలు దేశ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా ఉన్నాయని, భవిష్యత్తులో మహిళల పైన ఇలాంటి భాష పదజాలాన్ని వాడితే తగిన శాస్తి చేస్తారని వారు హెచ్చరించారు .ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా, భూక్యా బాబూలాల్ రిత్విక్ గౌడ్, సర్వేశ్ నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా నిమ్మల స్వామి

టేకుమట్ల జనవరి 07 ప్రజాజ్యోతి న్యూస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాలకు మేరకు టేకుమట్ల బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల గ్రామంలో నూతన బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు.టేకుమట్ల గ్రామశాఖ అధ్యక్షుడి గా నిమ్మల స్వామి, ఉపాధ్యక్షులు గా తుమ్మల నాగరాజు, మేకల మొగిలి, ప్రధాన కార్యదర్శి మాదారపు ప్రబాకర్, సహాయకార్యదర్శి సరికోమ్ముల ప్రభాకర్, సంయుక్తకార్యదర్శి బూస శ్రీను, కోశాధికారి మాట్ల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు తూర్పాటి రాములు,తిప్పనవేని రాజయ్య,శెట్టి మొగలి, వేమ వీరయ్య,రాం కుమారస్వామి, మచ్చ పోషలు,ముఖ్యసలహాదారుఆకోజు వర్ధచారి, మామిండ్ల ఎల్లస్వామి, బందెల శ్రీనివాస్,మారపెల్లి రాయకొమురు,అభిరాజు,ఈసందర్భంలో నిమ్మల స్వామి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్,ఎంపిటిసి అది సునిత రఘు, మండలఉపాధ్యక్షులు బోడ్డు సదానందం కు అలాగె నా ఎన్నికను ఎకగ్రీవం చేసిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు పింగిలి వెంకటేశ్వర్ల రెడ్డి, పోతనవేన ఐలయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్,రెడ్డి రాజుల రాజు,మరియు బీఆర్ఎస్ పార్టి ముఖ్య కార్యకర్తల పాల్గొన్నారు.

మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గైడ్స్ పంపిణీ

టేకుమట్ల జనవరి 07 ప్రజాజ్యోతి న్యూస్ మండలంలోని గరిమ్మిళ్ళపెల్లి హైస్కూల్లో మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థులకు గైడ్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు గైడ్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా వైద్యం ప్రభుత్వానికి రెండు కండ్ల లాంటివని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య వైద్యానికి ఇస్తున్న మొదటి ప్రాధాన్యతగా విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు తిప్పి రెడ్డి కృష్ణారెడ్డి,వైనాల రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,బండా శ్రీకాంత్,కత్తి సంపత్, నాంపెల్లి వీరేశం,దసారపు సదానందం, ఆడెపు సంపత్, మద్దెల కుమార్, మాదం కొమరయ్య, తోడేటి కుమార్,సంఘి రవి, కొలుగూరి అనిల్, కోయల చిరంజీవి, వంగ నరేష్,పెరుమండ్ల క్రాంతి గౌడ్, బొల్లపెల్లి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద జయంతి సందర్భంగా కోటగుళ్లలో స్వచ్ఛభారత్

గణపురం ప్రజాజ్యోతి జనవరి 07 వివేకానందుని జయంతిని పురస్కరించుకుని అఖిలభారత విద్యార్థి పరిషత్ గణపురం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాకతీయుల కలక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో మోడల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధం సాంబరాజు మాట్లాడుతూ వివేకానందుని ఆశయ సాధన కోసం హిందూ ధర్మ రక్షణ కోసం స్వచ్ఛ దేవాలయం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. యువకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిసరాలను పరిశుభ్రత ఉంచుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

మరిపెడ,జనవరి07(ప్రజాజ్యోతి) ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని మరిపెడ మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మరిపెడ మండల కేంద్రంలో బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ 29 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని కోరారు.ఎన్నికల ముందు ప్రకటించిన బీసీ డిక్లరేషన్ తుచ తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మరిపెడ తహసీల్దార్ సైదులుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు గంగాధర జనార్ధన్,మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పులి శ్రీనివాస్,మరిపెడ మండల పట్టణ అధ్యక్షులు భూక్య లింగం నాయక్,మండల బిజెపి నాయకులు రేఖ అశోక్,వెన్ను సాగర్, జక్కుల నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

ఒకే తరహా భోజనం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అందించాలి : ఏబీవీపీ

దేవరకొండ, జనవరి 07(ప్రజా జ్యోతి)
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నగరంలో ఉన్నటువంటి ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి తదుపరి విద్యార్థుల సమస్యలను

అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుఅంకురి శ్రీకాంత్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యార్థులతో సమానంగా... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా వారితో సమానంగా మెనూ అందించాలి. ఆర్టిఐ యాక్ట్ ప్రకారం.. ప్రభుత్వ అనుమతి పొందిన ఏ పాఠశాల కూడా విద్యార్థులకు పరీక్ష పెట్టి అడ్మిషన్ ఇవ్వకూడదు.. అట్లా అయితే గురుకులాలు, మోడల్ స్కూల్స్ కు ఎందుకు.. పెడుతున్నారు.. మనం చదువు చెప్పేది.. ఏ స్థాయి విద్యార్థుల కో.. ఆలోచన చేయండి... మేలుకోకపోతే విద్యార్థులు అందరూ ఇతర పాఠశాలల బాటే... రాష్ట్రం లోని పాఠశాలలు అన్ని ప్రభుత్వ సెమి రెసిడెన్సియల్ పాఠశాలలుగా మార్చాలి. రెసిడెన్షియల్' విద్యార్థుల మాదిరి మెనూ, కాస్మెటిక్ చార్జీలు అందజేయాలి. "ఒకే తరహా భోజనం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అందించాల అన్ని పార్టీల ఎంఎల్ఏ లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలి. ఒకే తరహా భోజనం అమలు అయ్యేటట్లు చూడాలి..ఇది అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా తీసుకోవాలి అని తెలియచేశారు . ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచందు నగర జాయింట్ సెక్రటరీ సంతోష్, హేమసుందర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దేలమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి

మద్దెలమ్మ తల్లి ఆలయానికి సందర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్..

దేవరకొండ, జనవరి 07(ప్రజా జ్యోతి)
దేవరకొండ పట్టణ పరిధిలోని మద్దెలమ్మ తల్లి ఆలయానికి సందర్శించి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో

సత్కరించారు.మద్దేలమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, జడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీలు జాని యాదవ్, గోవింద్ యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ భూదేవి సైదులు,యువ నాయకులు సుభాష్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరి పట్ల హర్షం

నడిగూడెం, జనవరి 7, ప్రజా జ్యోతి:
నడిగూడెం మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి హర్షం ప్రకటించారు. మండల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మండలంలోని రామపురం గ్రామంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి 20 లక్షలు రూపాయలు నిధులు కేటాయించడం పట్ల మండల నాయకులతో కలిసి కోదాడ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగూడెం మండలాన్ని అన్ని రంగాల్లో

అభివృద్ధి చేస్తానని నాయకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి, పల్లా వెంకటరెడ్డి,పల్లపు శ్రీనివాస్, గుండు లింగరాజు,బొడ్డు గోవర్ధన్, వేల్పుల సోమయ్య, పోలగాని సైదులు, శ్రీరాముల శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఖబర్దార్ బిజెపి నాయకుల్లారా

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్.

నడిగూడెం ,జనవరి 7 ,ప్రజా జ్యోతి:
ప్రియాంక గాంధీ గారి పై రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటుగా ఉన్నాయని, బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఈ వ్యాఖ్యలతోనే అర్థం చేసుకోవచ్చని అన్నారు. నాడు ఇందిరాగాంధీ హయాంలో గాని రాజీవ్ గాంధీ హయాంలో గానీ వైయస్సార్ హయంలో గాని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హయాంలో గాని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు బ్రహ్మరథం పడుతూ రాజకీయంగా,ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే.. ఈ బీజేపీ ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ మహిళలను స్వేచ్ఛగా నిర్భయంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీధురిని వెంటనే సస్పెండ్ చేసి,యావత్ మహిళలోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు...
లేనియెడల తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బిజెపి కేంద్ర మంత్రి మరియు ఎంపీ ఎమ్మెల్యేలను తెలంగాణ రాష్ట్రంలో రోడ్లపై తిరగనివ్వనని హెచ్చరించారు.

సీనియర్ జర్నలిస్ట్ అద్దంకి నాగేశ్వరావుకి ఘన నివాళులు

మిర్యాలగూడ ,జనవరి 07,(ప్రజాజ్యోతి): జర్నలిస్టుల హక్కుల సాధన కోసం దివంగత సీనియర్ జర్నలిస్ట్ అద్దంకి నాగేశ్వరావు కృషి చేశారని ప్రముఖ వైద్యులు, సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు అన్నారు. నాగేశ్వరావు వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రెస్ క్లబ్ ఏర్పడడానికి ప్రధాన కారణం అద్దంకి నాగేశ్వరావు అని అన్నారు . పేద జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ద్వారా చేయూత నిచ్చేవాడని, ఏ ఆపద వచ్చినా ముందుండి పరిష్కరించేవాడని అన్నారు . సీనియర్ జర్నలిస్టు హమీద్ మాట్లాడుతూ తన సహచరుడు అయిన అద్దంకి నాగేశ్వరావు మిర్యాలగూడ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. మరో సీనియర్ వాడపల్లి రమేష్ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం కోసం పని చేశామని . ఉమ్మడిగా ఉంటూ శాంతి సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఆనాటి జర్నలిస్ట్ అద్దంకి నాగేశ్వరావు కు దక్కుతుందని పేర్కొన్నారు. అన్వేషి ఎడిటర్ అన్నెబోయిన మట్టయ్య మాట్లాడుతూ నాగేశ్వరావు ఆంధ్రజ్యోతి మిర్యాలగూడ ఇన్చార్జిగా ఉన్న సమయంలో ఆయన సహకారంతో విశ్లేషత్మక కథనాలను ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగేశ్వరావు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉన్న సమయంలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించారని గుర్తు చేశారు. పయిలం ఎడిటర్ పేర్ల వెంకటయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల

సంక్షేమం కోసం నాగేశ్వరావు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ లక్ష్మణ్, సాగర్, నేటి తెలంగాణ ఇంచార్జ్ అలుగుబెల్లి వెంకట్, ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి
మార్కెట్ రేట్లకు అనుగుణంగా ధరలు పెంచాలి
ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి

నల్గొండ జనవరి 7 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రం లో ఐసిడిఎస్ లో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్ లు, హెల్పర్ లకు ప్రభుత్వం కనీస వేతనం 26 వేలు వేతనం ఇవ్వాలని అంగన్వాడీ కేంద్రాలు కు కరెంట్, త్రాగునీరు, మరుగు దొడ్లు, నూతన భవనాలు కట్టించాలని, గర్భిణీ స్త్రీ లు కూర్చునేదుకు చైర్స్ అందించాలి కోరారు. అంతేకాకుండా సెంటర్ లకు వంట పాత్రలు, షోప్స్, చాపలు,

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మినీ నుండి పదోన్నతి పొందిన వారికీ పెంచిన గౌరవ వేతనం 9 నెలలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే ఇవ్వాలనీ, అంగన్వాడీ టీచర్స్ కు సూపర్వైజర్ పదోన్నతి కల్పించాలి డిమాండ్ చేశారు.జిపి యాప్ సడలించాలని రిజిస్టర్ల పైన స్పష్టత ఇవ్వాలి, పెండింగ్ లో ఉన్న ఇంటి అద్దె లు, గ్యాస్ బిల్స్ , ఆరోగ్య లక్ష్మి బిల్స్, ఈవెంట్ బిల్స్, స్టేషనరీ బిల్స్, తక్షణం విడుదల చేయాలని ఆయన కోరారు. మెనూ ఛార్జి లు 10 ఏళ్ల క్రితం ఉన్న మార్కెట్ రేట్ల ప్రకారం ఉన్నాయనీ ప్రస్తుత మార్కెట్ లో కూరగాయలు ధరలు, సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కావున గర్భిణీల కు, బాలింత కు 20 రూపాయలు, చిన్నారులు కు 15 రూపాయలు మెనూ పెంచాలని కోరారు. ఛార్జ్, అందించాలి అని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు 10 లక్షలు, ఆయాకు 5 లక్షలు రూపాయలు ఇవ్వాలని కాళిగా ఉన్న టీచర్స్, హెల్పర్స్ పోస్టుల ను భర్తీ చెయ్యాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ వస్తుందని ఆరోపించారు. ఐసిడిఎస్ పరిరక్షణ కోసం పోరాటాలను తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో మోతిలాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి, గీత పని వారల సంఘం జిల్లా కార్యదర్శి పి. వీరస్వామి, తెలంగాణ అంగన్వాడి టీచర్, హెల్పర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఏం. శాంతకుమారి,నేనావత్ విజయ, అంజలి, ఏ. యాదమ్మ, కవిత, జయమ్మ, భాగ్యమ్మ, జయమ్మ, పద్మ, వసీమా బేగం, స్వప్న, నిర్మల, సరస్వతి, భారతి, సునీత, మంగ, సుశీల, ధనమ్మ, జయమ్మ, సైదమ్మ, సంతోష, స్వర్ణ, పార్వతి, జ్యోతి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల పంపిణీలో జిల్లా మంత్రి జోక్యం చేసుకోవాలి

ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే అందజేయాలి
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నల్గొండ, జనవరి 7 (ప్రజా జ్యోతి)
లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోక్యం చేసుకొని వాటిని లబ్ధిదారులకు స్వాధీన పరచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం డబల్ బెడ్

రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో పెద్ద గడియారం సెంటర్ లో రెండవ రోజు రిలే నిరాహారదీక్ష లకు ముఖ్యఅతిథి గా జూలకంటి రంగారెడ్డి హాజరై దీక్షలో కూర్చున్న వాళ్లకు పూలదండలు వేసి దీక్షను ప్రారంభించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న టైంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసి నల్లగొండ పట్టణంలో సుమారు 552 ఇండ్ల నిర్మాణం చేపట్టి ఏడు సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు అందివకపోవడం విచారకరమన్నారు.
నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నల్లగొండ పట్టణంలో ఎంపికైన వారందరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల కోసం వారు చేసే ఆందోళన కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని, అవసరమైతే కలెక్టర్ తో, మంత్రులతోని, ముఖ్యమంత్రి మాట్లాడి మీ అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేవరకు పనిచేస్తామని దీక్షలో కూర్చున్న లబ్ధిదారులందరికీ హామీ ఇచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ యం డి. సలీమ్ మాట్లాడుతూ నల్లగొండ పట్టణ 48 వార్డుల నుండి ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థంగా లాటరీ ద్వారా ఎంపికైన పేద ప్రజలందరికీ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి సయ్యద్ హశ%శీ%. సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు దబ్బీ కారు మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి ఆనంద్, మహిళా జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణ కుమారి, కునుకుంట్ల ఉమారాణి, సీఐటీయూ పట్టణ నాయకులు అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు నరేష్, రైతు సంఘం నాయకుడు ఊట్కూరు మధుసూదన్ రెడ్డి,డబు ల్ బెడ్ రూమ్ పోరాట కమిటీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, కో కన్వీనర్ గంజి నాగరాజు, లబ్ధిదారులు విజయలక్ష్మి, జయమ్మ, కల్లూరు లక్ష్మీ, సత్తమ్మ, నగీన, వెంకటయ్య, రిజ్వాన్, ఎస్ కె. లతీఫ్, ప్రభాకర్, గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన, అభివృద్ధిలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

– డి ఇ ఓ బొల్లారం బిక్షపతి

దామరచర్ల , జనవరి 07,(ప్రజాజ్యోతి):
అభ్యసన,అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే

కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి హెచ్చరించారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, వీర్లపాలెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికముగా తనిఖీ చేసి రిజిస్టర్లు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కేజీబీవీ బాలికలు గత నెల రోజులుగా అభ్యసన వాతావరణ నికి దూరంగా ఉన్నారని అభ్యసన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయినులు పాఠ్యప్రణాళిక, వార్షిక ప్రణాళిక, బోధనోపకరణముల ఆధారంగా తరగతి గదిలో అభ్యసన ప్రక్రియలు రూపొందించి పాఠ్యాంశంపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు . ఇప్పటికే సిలబస్ పూర్తి అయినందున పునరాభ్యాసనం చేయించి విషయాల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి వార్షిక పరీక్షలకు సంసిద్ధులను చేయాలని ఆదేశించారు . ప్రభుత్వం నిర్దేశించిన కొత్త మెనూ ప్రకారం భోజనాలు పెట్టించాలని ఆహార పదార్థాలు తాజాగా వేడివేడిగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ఉన్నత పాఠశాల వీర్లపాలెం ఉపాధ్యాయుల పాఠ్యప్రణాళిక డైరీలను పరిశీలించి రాయని వారిని మందలించారు. ఒకే ప్రాంగణంలో ఉన్న రెండు ప్రాథమిక పాఠశాలను కలిపి నడపాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. వారి వెంట మండల విద్యాధికారి ఎం. బాలాజీ నాయక్, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి అరుణ, ప్రధానోపాధ్యాయులు పుష్పలత ఏ శంకర్, పంతులు తదితరులు ఉన్నారు.

గురుకుల్ స్టడీ మెటీరియల్ ను అందజేసిన మేడి హరికృష్ణ

నార్కట్ పల్లి జనవరి 7 (ప్రజా జ్యోతి):
మండలం చౌడంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 2025-26 విద్యాసంవత్సరంలో ఐదో తరగతి లో చేరేందుకు ఫిబ్రవరి 23న తెలంగాణ ప్రభుత్వం

నిర్వహించునున్న వి.టిజీ సెట్ గురుకుల ప్రవేశ పరిక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ తన సొంత నిధులతో కొనుగోలు చేసిన గురుకుల స్టడీ మెటీరియల్ ను మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గురుకుల విద్య వరమని ,ఈ యొక్క అవకాశాన్ని నాలుగో తరగతి చదివే ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్టడీ మెటీరియల్ ను ఉపయోగించి గురుకులాల్లో సీటు సాధించాలని ఆయన ఆకాంక్షించాలు.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యారాలు అలుగుబెల్లి శ్రీలత,ఉపాధ్యాయుడు యాచరం రమణభార్గవ్,తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో బ్యాక్ లాగ్ సీట్ల కోసం ఫిబ్రవరి 1 లోపు దరఖాస్తు చేసుకోవాలి

– ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.కృష్ణ నాయక్

మిర్యాలగూడ, జనవరి 07,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ మండలం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో బ్యాక్ లాగ్ సీట్ల కోసం ఫిబ్రవరి ఒకటో తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంద్రావత్ కృష్ణా నాయక్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని 5, 6,9 వ తరగతులలో మిగిలిపోయిన సీట్ల కోసం ప్రవేశ ప్రకటన వెలువడిందని తెలిపారు. కులం, ఆదాయం, పుట్టినరోజు సర్టిఫికెట్స్, ఆధార్ కార్డ్, ఫోటోతో పాటు వంద రూపాయల రుసుముతో దరఖాస్తు ఫామ్ ను నింపి ఇంటర్నెట్ సెంటర్ నుండి కానీ లేదా పాఠశాలలో ఏర్పాటుచేసిన సహాయ కేంద్రం నుండి కానీ ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9533363742 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

మానవత్వం చాటిన గాంధీ పార్కు ఉపాధ్యాయులు

బాధిత విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

మిర్యాలగూడ, జనవరి 07,(ప్రజాజ్యోతి): పట్టణంలోని గాంధీ పార్క్ హైస్కూల్లో ఉపాధ్యాయులు తమ పాఠశాలకు చెందిన బాధిత విద్యార్థికి మంగళవారం ఆర్థిక సహాయం అందజేసి మానవత దృక్పథాన్ని చాటుకున్నారు. ఇదే పాఠశాలకు చెందిన 8వ తరగతివిద్యార్థి దాసరి సాత్విక్

యొక్క ఇల్లు ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయింది. గాంధీ నగర్ చెందిన సామాజిక కార్యకర్తలు దైద శ్రీనివాస్, అవి రెండ్ల సందీప్ కుమార్ లు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకు పోవడంతో స్పందించిన వారు సాత్విక్ ఇంటినిసందర్శించారు. విద్యార్థికి ఆరువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు కురువ, ఉపాధ్యాయులు ప్రవీణ్, రామ్ రెడ్డి, పార్వతి ,నిర్మల, వెంకటరమణ చారి, ఎలీషా, రమేష్, పద్మ ,సలీమా ,సరిత, రజిత, నిర్మల, సైదులు, వెంకన్న, సంధ్య, జ్యోతి, మధు, సౌమ్య, శ్రీనివాస్, కిరణ్ ,నాగమణి,చిలుముల, చిన్న వెంకటి, కత్తుల,అవినాష్, దైద పవన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట రెడ్డి

నడిగూడెం, జనవరి 7, ప్రజా జ్యోతి:
పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట రెడ్డి అన్నారు. మంగళవారం

మండలం లోని రామాపురం గ్రామానికి చెందిన గుజ్జా శ్రీనివాస్ కు 60 వేల రూపాయల చెక్ ను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని,ఈ ప్రభుత్వం లో ఎలాంటి పైరవి లేకుండా అర్హులైన వారికి ప్రతి సంక్షేమ పథకం అందిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జా అంజి పాల్గొన్నారు.

ఈకే పేటలో ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్

ఎంపీడీవో సయ్యద్ ఇమామ్

నడిగూడెం, జనవరి 7, ప్రజా జ్యోతి:
నడిగూడెం మండలంలోని ఈకే పేటలో ఇందిరమ్మ ఇళ్ల యాప్ వివరాల

నమోదు సర్వే పై నడిగూడెం ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ మంగళవారం సూపర్ చెక్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేసిన వివరాలు పై రెండవ విడతగా సూపర్ చెక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఆరు ఇండ్లపై సూపర్ చెక్ నిర్వహించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభన్ పాల్గొన్నారు..

అమృత్ పథకం కింద రూ.52 కోట్లతో అభివృద్ధి

* మంచినీటి సరఫరా పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కామారెడ్డి బ్యూరో, జనవరి 7 (ప్రజాజ్యోతి): కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం బాన్సువాడ మున్సిపల్ ప్రాంతంలో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,50 సంవత్సరాలకు సరిపడే త్రాగునీటి సౌకర్యాల పనులు చేపట్టడం అభినంద నీయమన్నారు. గడచిన 4 ఎండ్లలో ఒక వేయి కోట్ల రూపాయలతో నియోజక వర్గంలో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గంలో 175 కోట్లతో పెదలకు 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శేట్కర్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతం వంద శాతం ఇరిగేషన్ ప్రాంతమని అన్నారు. బాన్సువాడ నియోజక వర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడ నియోజకవర్గంలో 70 వేలకు పైగా ఇళ్ల, మున్సిపల్ లో 8900 ఇళ్లు ఉన్నాయని ఆయా గృహాలకు సరిపడా త్రాగునీటి సౌకర్యాలకు గత స్కీమ్ ద్వారా ఉన్నప్పటికీ, పెరుగుతున్న జనాభా, అవసరాల దృష్ట్యా అమృత్ 2 పథకం క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాబోయే తరాల వారికి నీటి ఎద్దడి సమస్యలు లేకుండా ఉండేందుకు పనులను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఉన్న నీటి ట్యాంకులకు తోడు మరిన్ని ఎక్కువ సామర్థ్యం గల ట్యాంకుల నిర్మాణాలు చేపట్టనున్నామని తెలిపారు. కోటగల్లి గుట్టమీద 18 లక్షలు లీటర్ల, ఇతర ప్రాంతాల్లో 8 లక్షలు,6 లక్షల, 2 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను నిర్మించనున్నట్లు తెలిపారు. రాబోయే 50 సంవత్సరాల వరకు అవసరమయ్యే నీటి సౌకర్యాలను సమకూరుస్తున్నమని తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గంలో సాగు, త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒకవేయి కోట్లతో ఇరిగేషన్ పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. గరీబొల్లకి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని, త్వరలో ఆ ప్రక్రియ ప్రారంభం చేస్తామని తెలిపారు. ఇళ్ల స్థలాలు లేని పెదాలకు భూములు మంజూరు చేయాలని కోరారు.

- అంతకు ముందు 40 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రొహిబిష్ అండ్ ఎక్సైజ్ కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు.
- రోడ్డు సేఫ్టీ కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీ ను మంత్రి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

పబ్లిక్ హెల్త్ సెంటర్ లో ఆశా డే

రామారెడ్డి జనవరి 7 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత సిబ్బంది. శారద జెండర్ స్పెషలిస్ట్ రామారెడ్డి పబ్లిక్ హెల్త్ సెంటర్లో ఆశా డే సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆశలకు బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం లో ఆడపిల్ల చదువు కుటుంబానికి వెలుగు నిస్తుందని, స్త్రీ పురుషుల వివక్షత పైన గృహహింస,పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు, గర్భ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సైబర్ క్రైమ్, బాల్య వివాహాల నిషేధ చట్టం, స్త్రీలు ఎ హింసకు గురికాకుదని మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, సఖి సేవలు వాడుకో వలని, స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్స్, ప్రధానమంత్రి సుకన్య సమృద్ధి యోజన, సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి భీమ యోజన, అటల్ పెన్షన్ యోజన, పి ఎం ఎం వై, పి ఎం ఈ జి పి, హెల్ప్ లైన్ నెంబర్ 100, 1930,1098,14567 ల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సురేష్, హెచ్ ఈ ఓ భీమ్, సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశలు గర్భిణీలు పాల్గొనడం జరిగింది.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

* కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

రామారెడ్డి జనవరి 7 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం అన్నారం రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, 20 చెక్కులు ముఖ్య మంత్రి సహాయ నిధి 6చెక్కులు లబ్దిదారుల కు పంపిణీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సువర్ణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికాంత్, ఎంపీడీవో తిరుపతి రెడ్డి, అన్నారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాగర్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు సాయిరాం గౌడ్,మండల జనరల్ సెక్రెటరీ రాజశేఖర్, బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపు గంగారాం, అన్నారం గ్రామ బిజెపి అధ్యక్షులు నరేష్ , మద్దికుంట బిజెపి గ్రామ అధ్యక్షులు ముత్యాల రాజు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఉచిత కంటి పరీక్షలు

కామారెడ్డి బ్యూరో, జనవరి 7 (ప్రజాజ్యోతి): కామారెడ్డి రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవలలో భాగంగా సోమవారం ఆర్టిఏ ఆఫీస్, నరసన్నపల్లి లో ఊచిత కంటి పరీక్షలు,రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ అవగాహనా కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి, ప్రసంగిస్తూ కంటి పరీక్షలు విధిగా చేసుకోవాలి అని కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్లు, సాధారణ పౌరులని ఉద్దేశిస్తూ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పదుల సంఖ్యలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. రక్త దానం చేసినవారికి ప్రశంస పత్రాలు అందచేశారు.మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి,కార్యక్రమ నిర్వహణకి సహకరించిన వైద్య బృందానికి మరియు రవాణా శాఖ సిబ్బంది కి ధన్యవాదములు తెలిపారు.

చెక్కుల పంపిణీ

కామారెడ్డి బ్యూరో, జనవరి 7 (ప్రజాజ్యోతి): కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, ముఖ్య మంత్రి సహాయ నిధి లబ్దిదారులకు చెక్కుల ను కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో మొత్తం 140 సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు, 405 కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశామన్నారు.

బాయ్స్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో

రెంజల్, జనవరి 07(ప్రజాజ్యోతి): మంగళవారం రోజున రేంజల్ మండల కేంద్రంలో గల బాయ్స్ హాస్టల్ ను ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి అనంతరం వంటగదిలోని వంట సామాగ్రిని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని భోజనం విషయంలో మాత్రం తప్పనిసరిగా నాణ్యత పాటించాలని హాస్టల్ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోరెవెన్యూ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

*మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో

రామారెడ్డి జనవరి 7 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం రోడ్డుపై రాస్తారోకో చేసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..!రైతు రాజ్యం అని చెప్పుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ రైతులని నట్టేట ముంచుతూ కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టోలో చెప్పిన డిక్లరేషన్ ప్రకారం హామీలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలమైన ఎలాంటి సంక్షేమ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఎద్దేవా చేశారు. రైతులకు రుణమాఫీ అందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా పై ఇప్పటివరకు కూడా క్లారిటీ లేదని, కన్నతల్లికే గాజులు కొనివ్వని ప్రభుత్వం పిన్న తల్లికి గాజులు కొనిచ్చిన సామెతగా అసలైన రైతులకే దిక్కులేదు, గొప్పలు చెప్పడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు కూడా సమానంగా హక్కుపత్రాలతో పాటు కౌలు రైతులకు కూడా పంట రుణాలను మంజూరు చేసి, కౌలు రైతును ఆదుకుంటామని ప్రగలుపలు పలికి ఆదుకోలేదని కౌలు రైతుని నట్టేటముంచేసిందని, వరి ధాన్యానికి మద్దతు ధర ఇవ్వలేదని..? ఏదైతే మేనిఫెస్టోలో రైతు బరోసకు 15వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పుడు 12000/- ఇస్తాను అనడం సిగ్గుచేటని రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని కాంగ్రెస్ నాయకులను ప్రజాక్షేత్రముల లో నిలదీస్తామని ఇచ్చిన హామీ మేరకు 15 వేల రూపాయలు ఇవ్వకపోతే అడుగడుగునా అడ్డుకుంటామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్ర మంలోబిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్, దండ బోయిన సిద్ధ రాములు, మాజీ ఎంపీటీసీ రాజాగౌడ్, బానూ రి నర్సారెడ్డి, కట్టకుండా సుధాకర్, కాసర్ల రాజేందర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రుద్రబోయిన పెంట య్య, కడెం శ్రీకాంత్, హనుమాల రాజయ్య, ఆయా గ్రామ ల అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులు రైతులు పాల్గొనడం జరిగింది.

కాలభైరవ ఆలయంలో సింధూర పూజలు

రామారెడ్డి జనవరి 7 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఇరు గ్రామాలలో ఈసన్నపల్లి, రామారెడ్డి, లోకొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలువబడుతూ భక్తులకు కొలిచిన వారికి కొంగు బంగారం గా మహా పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారికి సేవకు పాత్రులు అవడం వలన ఆలయ సిబ్బంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామి వారిని అలంకరించి ప్రత్యేక పూజలను జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది. ఆలయ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు గంజి సతీష్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగల శ్రీనివాస్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఇవో ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల యజమానులపై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేసి స్టాక్ లను పరిశీలించాలి



- ఈ నెల 25 లోగా నిర్ణయించిన కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సరఫరా చేయని పక్షంలో సదరు రైస్ మిల్లుల యజమానులపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, జనవరి 7 (ప్రజాజ్యోతి): 2023-24 సంవత్సరం రబీ కాలానికి సి.ఏం.ఆర్. త్వరగా సరఫరా చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం రబీ కాలానికి సంబంధించిన సి.ఏం.ఆర్. (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యానికి అనుగుణంగా మిల్లర్లు సరఫరా చేయలేదని, ఈ నెల 25 లోగా నిర్ణయించిన కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సరఫరా చేయని పక్షంలో సదరు రైస్ మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆయా రైస్ మిల్లులను తనిఖీ చేసి స్టాక్ లను పరిశీలించాలని తెలిపారు. సి.ఏం.ఆర్. త్వరితగతిన సరఫరా చేయాలని అన్నారు. గత ఖరీఫ్ లో సి.ఏం.ఆర్. సరఫరాలపై కలెక్టర్ వాకబు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన తేదీ లోగా సి.ఏం.ఆర్. సరఫరా చేయని మిల్లర్లకు నోటీసులు జరీచేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు మిల్లర్లు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లి కార్జున్ బాబు, మిల్లర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు రౌడీల పాలన

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లా వ్యవహరిస్తూ రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన కాంగ్రెస్ పార్టీ తన తీరును వెంటనే మార్చుకో వాల్సిన అవస రం ఉందని,ఈ రకమైన హింసతో ప్రజాస్వా మ్యాన్ని దెబ్బతీ స్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ తమ నిరాధారమైన ఆరోపణలకు భౌతిక దాడులను జోడిం చడం అత్యంత దిగ జారిన రాజకీయ పద్ధతి అన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై కుట్రపూ రిత దాడిని ప్రోత్సహించి నందుకు ముఖ్యమంత్రి గారు భారతీయ జనతా పార్టీకి భహి రంగ క్షమాపణ చెప్పాలని డి మాండ్ చేసారు. కాంగ్రెస్ చెప్పు కునే ఇందిరమ్మ పాలన.. ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నిం చారు ఇది ప్రజా పాలన కాదు రౌడీల పాలన అని ఘాటుగా స్పందించారు.కాంగ్రెస్ పార్టీకి ఇది ఒక గంభీర హెచ్చరిక: బీజేపీ కార్యకర్తలు శాం తికి, ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నా, మా సహనాన్ని అసమర్థతగా భావించొద్దని ఇటువంటి చర్యలు పునరా వృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉండాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజాధరణను తట్టుకోలేని కాం గ్రెస్ పార్టీ గతంలోనూ ప్రధానమంత్రి పైన గాంధీ-నెహ్రూ కుటుం బసభ్యులు.. తీవ్ర అసహనంతో.. తక్కువ కులంవా డు, చాయ్ అమ్ముకునే వ్యక్తి ఎలా ప్రధాని అవుతారు, మౌత్ కా సౌదాగర్, హిట్లర్ వంటి ఎన్నో పదజాల వాడారు.. దీన్ని ఖండిస్తూ బీజేపీ ఎక్కడైనా వారి పార్టీ కార్యాలయాలపైనా లేదా వారి పార్టీ కార్య కర్తలపైనా దాడులు చేసిందా? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులూ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలని బీజేపీ కార్యాల యాలపై దాడులు చేసినంత మాత్రాన ప్రజల గుండెల్లో బీజేపీకి ఉన్న ప్రేమ, ఆదరణ తగ్గదని కాంగ్రెస్ పార్టీ గ్రహించా లన్నారు.ఇలాంటి దాడులకు పాల్పడిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధి కార యంత్రాంగా న్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా ఉపా ధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, కార్పొరేటర్లు ఎర్రం సుధీర్ గారు ,మాస్టర్ శంకర్ గారు,మాజీ కార్పొరేటర్ మా యావర్ సాయి రామ్ గారు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూల్,బస్తీ దవాఖానాలో ఆకస్మిక తనిఖీలు

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి నిజామాబాద్ నగరంలోని 34వ డివిజన్ మిర్చి కాంపౌండ్ లోని యుపిఎస్ పాఠశాలను, బస్తీ దావఖానను *అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గారు ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు యుపిఎస్ పాఠశాలలో ఆరు మంది ఉపాధ్యాయులు ఉన్న, మౌలిక సౌకర్యాలు అన్ని ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య 40 మాత్రమే ఉందని సరైన విద్య అందించకపోవడమే కారణం అన్నారు,విద్య సంవత్సరం మొదలై ఏడు నెలలు పూర్తి కావొస్తున్న మిర్చి కాంపౌండ్ లోని యుపిఎస్, ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల విద్య ప్రాథమిక దశలోనే ఉందని మండిపడ్డారు.ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు గత నాలుగు రోజుల నుండి రావడం లేదని ఆమెకు బదులు వేరే టీచర్ ని పెట్టి నడిపిస్తు పాఠశాలకు రాని విద్యార్థులు వచ్చినట్లు రిజిస్టర్ లో హాజరు వేయడం పై మండిపడ్డారు.జిల్లా విద్యశాఖ అధికారి(DEO)తో వెంటనే ఎమ్మెల్యే మాట్లాడి ఉర్దూ టీచర్ పైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యసంవత్సరానికి మిర్చి కాంపౌండ్ పాఠశాలను మోడల్ స్కూల్ గా తీర్చి దిద్దేల చర్యలు తీసుకుంటాం అన్నారు, ఉపాధ్యాయులు చిత్త శుద్ధితో విద్యార్థులకు విద్య బుద్ధులు సకాలంలో నేర్పించి ఉన్నత విద్యార్థులుగా తీర్చి దిద్దాలని, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివిపించే విదంగా తల్లితండ్రుల్లో అవగాహన కల్పించాలని సూచించారు.బస్తీ దావఖానాలో సకల వసతులు ఉన్నప్పటికీ డాక్టర్ & సిబ్బంది నిర్లక్ష్యం వల్ల బస్తీ ప్రజలకు వైద్యం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు, రిజిస్టర్ లో మాత్రం రోజు 70 నుండి 80 మంది వస్తున్నట్లు రికార్డు మెయింటైన్ చేస్తున్న అందులో స్వయంగా ఒక ఇద్దరికీ కాల్ చేసి ఎమ్మెల్యే మాట్లాడగా వారు నిజామాబాదు వాసులం కాదు అని జవాబు ఇవ్వడం జరిగిందన్నారు. దావఖానకు వచ్చే రోగులను కనీసం పట్టించుకోకుండా, మందులు ఇవ్వకుండా, ఎటువంటి చెక్ అప్ లు నిర్వహించకుండ తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్న దావఖాన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారి DM&HO ని ఆదేశించడం జరిగింది.అనంతరం అంగన్వాడీ సెంటర్ ను సందర్శించడం జరిగింది, అలాగే డివిజన్ లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ కల్పన మల్లేష్ గుప్తా గారు,డివిజన్ బీజేపీ నాయకులు పవన్ ముండడ, (పండు) బంటు ప్రవీణ్ ,తారక్ వేణు,వనిత, సురేష్ గారు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సందరి బాలయ్య 58వ వర్ధంతి

చిన్నకోడూర్,జనవరి 7,(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సందిరి బాలయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుడిసె లక్ష్మయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తమలపాకు వ్యాపారం చేస్తూ అక్కడున్నటువంటి సముద్ర తీర ప్రాంత గంగపుత్రుల యొక్క స్థితిగతుల్ని పరిస్థితుల్ని చూసి అసంఘటితంగా మచ్చకార్మిక రంగంలో పనిచేస్తున్న గంగపుత్రుని చూసిసంఘటితంఐక్యంచేయడానికి. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో గంగపుత్ర సంఘాల్ని స్థాపించి వారిని ఐక్యం చేసి. ప్రతి గ్రామంలో గంగపుత్ర సంఘ భవనాలు నిర్మించడం అంటే సందిరి బాలయ్య యొక్క ఆశయము గంగపుత్రుని ఐక్యం చేసిందనేది చెప్పకనే చెప్పాలి అన్నారు. గంగపుత్రుల హక్కుల్ని కాపాడడానికి కోసం మనమంతా ఐక్యంగా ఏక సంఘ నిర్మాణం చేసుకొని మన గంగపుత్రుల హక్కుల్ని సాధించుకోవాలని కలలుగన్న సందిరి బాలయ్యకు యావత్ గంగపుత్రుల తరఫున నివాళులు అర్పిస్తూగంగపుత్ర జాతిపిత మహాలు సందిరి బాలయ్య. 58వ వర్ధంతి ఘనంగా నిర్వహించమన్నారు. అలాగే మండలంలోని 52 సంవత్సరాలుగా గంగపుత్ర సంఘం. ఏర్పడి చాలా ఆదర్శనంగా నిలుస్తుంది అని రాబోయే రోజుల్లో పాలు సేవ కార్యక్రమాలు చేపడతమన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్, గంగపుత్ర సంఘం సభ్యులు,కనుగుల లక్ష్మయ్య,గొటే లక్ష్మణ్,చంద్రయ్య, మహిళా అధ్యక్షురాలు పంపరి వినోద,మోహన్, చంద్రయ్య, గుడిసె ప్రభురాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో

* భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరించిన
*ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

రాయపోల్ జనవరి 7 ప్రజా జ్యోతి: భద్రాచల దేవస్థానం ఈనెల 10న ఘనంగా నిర్వహించే వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి)కి సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రికలు, శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ గత 26సంవత్సరాల నుండి నిర్విరామంగా లక్షల మంది భక్తులచే రామకోటి లిఖింపజేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి నేడు భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి కరపత్రాలను, గోడ పత్రికలను ప్రతి సంవత్సరం పంపించడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. రాముని సేవకే అంకితమైన గొప్ప రామభక్తుడు అని కొనియాడారు. మూడు కోట్ల ఏకాదశులతో సమానమే ఈ ముక్కోటి ఏకాదశి అని అన్నారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ ఉత్తర ద్వారా దర్శనం వల్ల కోటిపుణ్యాల ఫలితం కలుగుతుందన్నారు. రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా భద్రాచల దేవస్థానం గుర్తించడం అయన భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రామచంద్ర, దూబకుంట మెట్రాములు, రాచకొండ శ్రీనివాస్, కుమ్మరి మల్లేశం, బయ్యారం నర్సింలు పాల్గొన్నారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం

* జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్

చేర్యాల ప్రజాజ్యోతి: చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం కోసం ఈనెల 20 తర్వాత మంత్రుల బృందాన్ని కలసి ఈ ప్రాంత ఆకాంక్షా, ఆవశ్యకతను తెలియజేస్తామని జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జేఏసి కార్యాలయంలో మాజీ ఎంపీపీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారణి అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో డా.పరమేశ్వర్ మాట్లాడుతూ.. గత నెలలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన సందర్భంలో డివిజన్ ఏర్పాటు కు కలెక్టర్ అనుకూలమైన వైఖరి చెప్పడం వల్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ప్రవేశ పెట్టారు. రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత తీవ్రతరం చేయడంలో భాగంగా ఈనెల 20తర్వాత మంత్రుల బృందంతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లను కలుడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, అందే అశోక్, అందె బీరయ్య, మల్లిగారి యాదయ్య, కొమ్ము నర్సింగ రావు, దాసరి శ్రీకాంత్, మేక మల్లేశం, మంజె మల్లేశం, ఆవుశర్ల యాదయ్య, సుందరగిరి భాస్కర్, చెరుకు రమణా రెడ్డి, రామడుగు బాల రాజు, పుర్మ సంజీవ రెడ్డి, తడక లింగమూర్తి, పాల లక్ష్మీ నారాయణ, బుట్టి సత్యనారాయణ, ఈరి భూమయ్య, ఎండీ. జహరద్దీన్, గూడ రాజిరెడ్డి, దండ్యాల లక్ష్మిరెడ్డి, నర్ర మహేందర్ రెడ్డి, మోకు ఉదయ్ రెడ్డి, కురారం బాల నర్సయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పిల్లి చంద్రం, వెంకటాద్రి, ఆరుట్ల వినిత్, జిల్లా వెంకటేశం పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

సిద్ధిపేట ప్రజాజ్యోతి : రెసిడెన్షియల్ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించేందుకు సిఎం రేవంత్ రెడ్డి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో డైట్ మెనూ ప్రకారం మంగళవారం విద్యార్థులకు పెట్టాల్సిన వంటలను వంట చేయలేకపోవడం పట్ల నిర్లక్ష్యం వహించిన వార్డెన్ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మాట్లాడుతూ వార్డెన్ కాంట్రాక్టర్ కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్ నామ్ చేసేలా కుట్ర చేస్తున్నారని అన్నారు. ప్రజలు తీర్పును ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే కొందరు కాంట్రాక్టర్లు అధికారులు వార్డెన్ లు టిఆర్ఎస్ నాయకులకు తొత్తుల్లాగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల కనుచూపుమేరలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది వార్డెన్లు వారు తీరును మార్చుకోకుంటే మంత్రులు పొన్నం ప్రభాకర్ కొండ సురేఖ దామోదర రాజనర్సింహ ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడి నుంచి బదిలీ చేయిస్తామని హెచ్చరించారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించేందుకు అన్ని రకాల సరుకులను ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. కానీ వార్డెన్లు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రభుత్వం అందించిన సరుకులను అమ్ముకొని డబ్బులు కూడా పెట్టుకుంటున్నారు అని మండిపడ్డారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి భోజనం అందించేందుకు సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాజు పడే ప్రసక్తి లేదని అన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు సిద్దిపేటలో ఉన్న హాస్టల్లో ఇదే తరహా మోసాలకు పాల్పడుతున్న వార్డెన్ కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వారిపై క్రిమినల్ కేసును నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళ ముద్దం లక్ష్మి ,బుచ్చిరెడ్డి , గుర్రం శ్రీనివాస్ రెడ్డి పాండు , కలీం ఉద్దీన్ ,గయ్యాజుద్దీన్ అక్బర్ ,చోటా అజ్మత్, చంది రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కవిత ,వనజ సాంబమూర్తి పాల్గొన్నారు.

యాసంగి మొక్కజొన్న సాగులో అధిక దిగుబడులకు సలహాలు

జగదేవపూర్, 07జనవరి(ప్రజాజ్యోతి) మండలంలోని తీగుల్ రైతు వేదిక ద్వారా రైతులకు యాసంగి మొక్కజొన్న సాగులో అధిక దిగుబడులకు అనువైన సలహాలు ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలంలోని రైతులు వీక్షించారు. డాక్టర్ జి మంజులత, ప్రధాన శాస్త్రవేత్త (ఆగ్రో) హెడ్, కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం వారు యాసంగి మొక్కజొన్న లో అధిక దిగుబడులకు రైతులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అలాగే రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ సహాయ సంచాలకులు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మరియు పాల్గొన్నారు.

బిజెపి ఆఫీస్‌పై యూత్ కాంగ్రెస్ నాయకుల దాడి హేయమైన చర్య

సిద్దిపేట ప్రజాజ్యోతి: బిజెపి ప్రధాన కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తొడుపునూరి వెంకటేశం మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితి మీరిపోతున్నాయని ధ్వజమెత్తారు. బిజెపి పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి చేయడానికి పునుకున్నారంటే కాంగ్రెస్ ఎంతకీ బరి తెగించిందో అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను హామలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ ను బిజెపి నిలదీస్తుంటే మిగుండు పడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, పరిపాలన చేత కాగా అల్లరల్లు సృష్టించాలని ఉద్దేశ్యమా? ప్రశాంతంగా తెలంగాణ ను ఏం చెయ్యాలని అనుకుంటారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదారాబాద్ లో శాంతి భద్రతల కాపాడాల్సిన ప్రభుత్వమే అశాంతి చెలరేగేలా దాడులు సంస్కృతికి తెర లేపిందని దుయ్యబట్టారు. బిజెపి తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

- ఆయిల్ పామ్ తోటను పరిశీలన
- ములుగు ఏ. డి. ఏ అనిల్ కుమార్

జగదేవపూర్, 07జనవరి(ప్రజాజ్యోతి) ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక ఆదాయం లభిస్తుందని ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో ఆయిల్ పామ్ పంటలో అంతర పంటలుగా కూరగాయలు మరియు ఆకుకూరలు సాగు చేస్తున్న రైతు మల్లేశం తోటను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ. 20,500 దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంత రావు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్, భాను, కిరణ్, కృష్ణమూర్తి, కవిత లు పాల్గొన్నారు.

ఎన్నికల్లో రైతులకు మాట ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్

* యువ నాయకులు షేక్ సోహెల్

జహీరాబాద్, జనవరి 07(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముం దు రైతులకు ఎకరాకు రైతు భరోసా పేరుతో రూ.15000లు ఇస్తామని చెప్పి వాగ్దానం చేసి ఓ ట్లు వేయించుకొని ఎన్నికల్లో గెలిచి ఆదికారం లోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఏడాది కాలంగా రైతులకు పెట్టుబడి సహాయం అందించింది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం కాకుండా మాట తప్పుతూ ప్రస్తుతం రూ.15000 లు కాకుండా రూ.12000 లు ఇస్తామని చె ప్పడం ఇది పూర్తిగా రైతులను ద్రోహం చేయడమే అవుతుంది అని బి ఆర్ ఎస్ యువ నేత షేక్ సోహెల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ కూడా చెప్పిన ప్రకారం రైతు లందరికీ చేయలేదు. ప్రస్తుతం రైతులు రైతు భరోసా కొరకు దరఖాస్తులు పెట్టుకోవాలని చెప్ప డం కూడ మోసపురిత కుట్ర కేవలం రైతుల సంఖ్యను కుదించడానికే ఇదో కొత్తనాటకం ఇప్ప టికే ఏడాదికాలంగా రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వనే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాది కాలం ఇవ్వాల్సిన రైతు భరోసా బకాయలను వెంటనే చెల్లిస్తూ రైతులకు ఏడాదికి రూ.15000 చెల్లించాలని డిమాండ్ చేశారు.

రైతులకు మొక్కజొన్న పంట నివారణ పై అవగాహన సదస్సు

* మండల వ్యవసాయ అధికారి వెంకటేష్

జహీరాబాద్, జనవరి 07(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గం ఝరాసంగం మండల వ్యవసాయ అధికారి మండలం లోని కృష్ణాపూర్ లో మొక్కజొన్న పంట ప్రస్తుతం 30 నుండి 40 రోజులు ఉంది. ఇప్పుడు కాండం తొలుచు పురగు దీని నివారణకు క్లోరాంత్రనిలిప్రిల్ 300 మిల్లి 200 లీటర్ నీటికి మరియు 25 టు 30 లో కార్బో ఫ్యురెన్ గుళికలు ఎకరానికి 3 కేజీలు ఆకుల సుడిలో వేయాలి పెను బంక నివారణకు డిమెత్తోయేట్ ఎకరానికి 200 గ్రామ్ 200 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి ముఖ్యంగా కత్తెర పురుగు నివారణకు ఇది సుడిలోని ఆకులను పూర్తిగా కత్తిరించి వెస్తుంది దీని. నివారణకు ఎమామెక్టిన్ బీజోయేట్ 400 గ్రామ్ చొప్పున 200 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఇందులో వ్యవ సాయ అధికారి వెంకటేష్, విస్తీర్ణ అధికారి, సంపత్, రైతులు సంగమేష్, వీరన్న, హనుమత్ యాదమ్మ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటాన్ని బహుకరించిన యువ నాయకులు

జహీరాబాద్, జనవరి 07(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం మండల స్తానిక ఎంఆర్ఓ ఎంపిడిఓ కార్యాలయాలలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ కుమార్ చేతుల మీదుగా కాంగ్రెస్ యువ నాయకులు సుధాకర్ రెడ్డి మరియు అభిలాష్ రెడ్డి కలిసి ముఖ్యమంత్రి చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన పట్ల ప్రజలు సంతోషం తో సంబరాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం రేషన్ కార్డుల విషయంలో ప్రకటించిన నిర్ణయా లకు రైతులు సంబరాలు జరుపు కొంటున్నారు. ప్రతి ఏడాది రైతులకు 12,000 అందించనున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం మరియు వ్యవసాయం పై ఆధారపడి ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం లక్ష్యంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ తిరుమల రావు, ఎంపిడిఓ సుధాకర్, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నవీన్ పాటిల్, లక్ష్మిరెడ్డి, మజర్ అహ్మద్, అన్వర్, అమృత్, సతీష్ స్వామి, సుభాష్ నాయక్ తదితరుల పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశలకు దరఖాస్తు చేసుకోండి

* పాఠశాల ప్రిన్సిపల్ తెనవతి

జహీరాబాద్, జనవరి 07(ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రములో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025 - 26 విద్య సంవత్సరానికి 6వ తరగతిలో , 7వ తరగతి నుండి 10వ తరగతులలో ఖాళీగా వున్న సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది అని పాఠశాల ప్రిన్సిపల్ తెనవతి ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. జనవరి 6వ తేది నుండి ఫిబ్రవరి 28వ తేది వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఓసీ విద్యార్థులకు 200/రూపాయలు రుసుము, బీసీ, ఎస్సి, ఎస్టీ, పీహెచ్ మరియు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125/ రుపాయాలు. దరఖాస్తు చేసుకున్న వారికీ ఏప్రిల్ 13వ తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం10 - 00గంటల నుండి మధ్యాహ్నం 12-00 వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2-00గంటల నుండి 4-00గంటల వరకు ఉంటుంది అని తెలపడం జరిగింది. కావున మండల విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

దళిత బహుజనులకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలి

- బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం

రాయపోల్ 07: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో దళిత బహుజనులకి రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని సిద్దిపేట జిల్లా ఎస్సీ మో ర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం అన్నారు. మంగళవారం రాయపోలు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలుప రచకపోగా, కొత్త హామీలతో ఊరాటించడం మంచిది కాదని తెలిపారు. విద్య రాజకీయ వెనుకబటు కలిగిన దళిత బహుజ నులన్నీ ముందుకు తేవడానికి స్థానిక సంస్థల్లో తగిన రిజర్వే షన్లు ప్రకటించాలని కోరారు. స్థానిక సంస్థల్లో సర్పంచులు పదవి కాలం ముగిసిన కొత్తగా ఎలక్షన్లు జరగకపోవడం వలన గ్రామ పరిపాలన కుంటుబడింది. రైతులకి రైతు భరోసా రాకపో వడం వలన పెట్టుబడులకి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ పరిపాలన సక్రమంగా సాగాలంటే ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని గజ్వేల్ రామచంద్రం డిమాండ్ చేశారు.

వరిలో కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా అందించకూడదు

తొగుట జనవరి 07 (ప్రజా జ్యోతి): వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున పెద్ద మాసాన్ పల్లి గ్రామ రైతు దాసరి దశరథం వరి సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. భాస్వరం మొక్క వేరు వ్యవస్థ పెరుగుదలకు సహాయపడుతుంది. భాస్వరాన్ని చివరి దుక్కిలో లేదా నాటిన 5 రోజుల లోపు వేయాలి , కాంప్లెక్స్ మరియు డిఏపి ఎరువులకు నెమ్మదిగా కరిగే స్వభావం ఉంటుంది .వీటిని పై పాటుగా అందించడం వలన కావలసిన సమయంలో పోషకాలు మొక్కలకు అందే అవకాశం ఉండదు ,దీనివల్ల పంటకు ఎటువంటి ప్రయోజనం ఉండదు పై గా భూమిలో భాస్వరం శాతం పెరగడం ద్వారా జింక్ పోషక లోపం ఏర్పడుతుంది.
పంట కాలాన్ని బట్టి యూరియాని మూడు లేదా నాలుగు దఫాలుగా వేసుకోవాలి.దుక్కిలో ఎకరాకు 50 కిలోల డిఏపి, వేసుకోవాలి నాటిన 12-15 రోజుల లోపు 35కిలోల యూరియాను ,15కిలోల పొటాష్ కలిపి వేయాలి ,మొక్క పిలుకలు వేసే ధశలో 35కిలోల యూరియా మరియు అంకురం తొడిగే దశలో మూడో 35 కిలోల యూరియా ,15కిలోల పొటాష్ వేసుకోవాలి.యూరియాతో త్రీ జి మరియు ఫోర్ జి గుళికలు కలపడం వలన గుళికల యొక్క సామర్థ్యం తగ్గిపోతుం ది.యూరియాతో పురుగుల మందు మరియు కలుపు మందులు కలిపి వాడరాదు అని తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

చేర్యాల ప్రజాజ్యోతి: ఆకునూరు గ్రామం లోని ఇమ్మానియేల్ గాస్పల్ మందిరం లో మాస్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ స్టేట్ కోఆర్డినేటర్ జంగిటి కృపావరం ఆధ్వర్యంలో మంగళవారం 100 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాస్, కోతి పాల్ , గడిపే పీటర్, ఖాత చంద్రయ్య, కోడూరి చంద్రయ్య, కోతి బాబు, కోతి మోష, ఎర్రోళ్ల సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

కాల్వ పక్కన కలప నిల్వ

జగదేవపూర్:07జనవరి(ప్రజాజ్యోతి) కలప నిర్వాహకులు ఎక్కడ పడితే అక్కడ కలప నిల్వ చేస్తూ దందా కొనసాగిస్తున్నారు. రోడ్డు పక్కన ప్రభుత్వ స్థలాలలో కలప నిల్వ దందా వల్ల వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన జగదేవపూర్ లో కాళేశ్వరం కెనాల్ పక్కన కలపను నిల్వ చేస్తూ నిర్వాహకులు కలప దందాను నిర్వహిస్తున్నారు. అలాగే గొల్లపల్లి రోడ్డులో కాంటా పక్కన నిల్వ చేయడం వల్ల వాహన దారులు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. వేప, తుమ్మ, చింత, టేకు తదితర చెట్లకు అటవీ శాఖ అధికారుల నుండి అనుమతి తీసుకోవాలి. అలాగే సుబేదార్, ఇతర చెట్లకు పంచాయతీ నుండి అనుమతి తీసుకుని చెట్లను కొట్టాలి కానీ జగదేవపూర్ లో అక్రమార్కులు అనుమతులు తక్కువ చెట్లు నరికేది ఎక్కువ అనే విధంగా కలప దందాను కోనసాగిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అటవీ శాఖ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి నెల కలప నిర్వాహకుల నుండి సం బంధిత అధికారులకు అమ్యమ్యలు అందుతున్నాయని ఆరోపించింది వ్యక్తం అవుతున్నాయి.

ప్రణాళిక బద్ధంగా విద్య బోధన చేయాలి

-మధ్యాహ్నం భోజనంపై నిర్లక్ష్యం చేదు
-ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరదర్శకంగా చేపట్టాలి
-ఎంపీడీవో విశ్వప్రసాద్

తాండూర్ జనవరి 7 ప్రజా జ్యోతి :-
ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రణాళిక బద్ధంగా సాగాలని తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్

ఉపాధ్యాయులకు సూచించారు. తాండూర్ మండలం నారాయణపూర్ ప్రాథమిక పాఠశాలతో పాటు గ్రామాన్ని మంగళవారం రోజు తాండూర్ ఎంపీడీవో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కోసం చేసిన సర్వే వివరాలను స్వయంగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పరిశీలించారు. అదేవిదంగా స్థానిక పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా సమర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం సమయంలో వంటగదిలో భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పనిసరిగా రోజువారిగా విద్యార్థులకు అందించే భోజనాన్ని కూడ మెనూ ప్రకారం వడ్డించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉసేన్, పంచాయతీ కార్యదర్శి రవి, అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

కమిషనర్ కాంగ్రెస్ నాయకుడి మధ్య ఫోన్ వార్!

-అసభ్యంగా మాట్లాడంటూ అలక
-కమిషనర్ కు అభిబ్ లాల క్షమాపణ చెప్పాలంటు కార్మికుల ఆందోళన
-ఎమ్మెల్యే సర్ది చెప్పడంతో వెన్నుతిరిగిన కార్మికులు

తాండూర్ జనవరి 7 ప్రజా జ్యోతి:- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అభిలాల మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహరెడ్డి ల మధ్య ఫోన్ వార్ పై వచ్చిన ఘటన మున్సిపల్ కార్మికులు ఆందోళనకు దిగే స్థాయికి చేరింది. మంగళవారం రోజు తాండూర్ మున్సిపల్ కమీషనర్ కు ఫోన్ కాల్ చేసిన కూడ మాట్లాడలేదని నిరుత్సాహానికి గురైన పట్టణ అధ్యక్షుడు మరో వ్యక్తికి ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడాడు అంటూ వాయిస్ కాల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో గందరగోళానికి గురిచేసింది. ఇట్టి విషయం తెలుసుకున్న కార్మికులు మున్సిపల్ కమిషనర్ ను అవమానపరిచే విధంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడాడని వెంటనే కమిషనర్ కు బేసరత్తుగా క్షమాపణ చెప్పాలంటూ మండిపడుతూ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఆందోళన కార్యక్రమం వద్దకు వెళ్లిన కౌన్సిలర్ సోమశేఖర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డిలు కార్మికులకు సర్ది చెప్పిన కూడ వినిపించుకోకపోవడంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఫోన్ కాల్ చేసి జరిగిన విషయం తెలియజేయడంతో ఫోన్ కాల్స్ సంభాషణ పై తాను సమాచారం తీసుకుని పరిశీలిస్తానంటూ కార్మికులకు హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు అధికారులు పాల్గొన్నారు.

బి.జె.పి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

భారతీయ జనతా పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు బందయ్య

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 07 :
బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ ముఖలు పాల్పడిన దాడిపట్ల చౌడాపూర్ బి.జె.పి మండల అధ్యక్షులు బందయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఈ దాడికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాధ్యత వహిస్తూ సమాధానం చెప్పాలని కోరారు..
కార్యాలయాలపై రాళ్ళు,కోడిగుడ్లు వేయడాలు ప్రజాస్వామ్యంలో ఇది సమంజసం కాదని చట్ట వ్యతిరేక పనులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించడం మూర త్వం చర్య అని కాంగ్రెస్ పార్టీ ముకలను బందయ్య హెచ్చరించారు.ఎవరైనా తప్పుడు వ్యాఖ్యలు చేసినట్లయితే ప్రజాస్వామ్య బద్ధంగా ఖండించాల్సినటువంటి అవసరం ఉందని,అవసరమైతే చట్టపరంగా కూడా శిక్షించవచ్చు,అంతేకానీ రాష్ట్రంలో అధికారం చేతిలో ఉంది అని చట్టాన్ని చేతిలోకి తీసుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ కార్యాలయాల పైన దాడులకు తెగబడడం ఇది దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని చౌడాపూర్ బందయ్య తెలిపారు.కార్యాలయం పైన దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ ముఖలను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వ పాఠశా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి,జనవరి 07 (ప్రజాజ్యోతి): సందయ్య మెమోరియల్ ట్రస్ట్ అందించే స్టడీ మెటీరియల్ తో బాగా చదువుకొని పదవ తరగతిలో విద్యార్థిని,విద్యార్థులు 100% శాతం ఉత్తీర్ణత సాధించాలి తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.సమాజంలో ఎంతో మంది ధనవంతులు ఉన్నారు కానీ ఉదార భావంతో సేవ చేయాలనే సదుద్దేశంతో వారు సంపాదించే సంపాదనలో 5% శాతం సమాజ సేవకు ఖర్చు చేస్తే మన దేశం,రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర నాయకులు ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ తెలుపుతూ మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా మియాపూర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాల ,మక్తమాబుపేటలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం పెంపొందించుకొని,క్రమశిక్షణ,పట్టుదలతో మా ట్రస్టు అందిస్తున్న స్టడీ మెటీరియల్ ను సద్వినియోగపరచుకున్నట్లయితే పదవ తరగతిలో మంచి మార్కులు సాధిస్తారు, గొప్ప గొప్ప చదువులు చదివి భవిష్యత్తులో మీరు ఉన్నత స్థాయికి వెళ్లి సమాజానికి సేవ చేయాలంటూ విద్యార్థిని,విద్యార్థులు ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల గౌడ్,మాణిక్ రావు, రాజేష్ గౌడ్,లక్ష్మణ్ ముదిరాజ్,గుండె గణేష్ ముదిరాజ్ ,రామకృష్ణారెడ్డి,కిరణ్, రాము,సురేష్ ,మల్లేష్ ఎన్.కె రవికాంత్,మాన్యం,పవన్ యాదవ్,ముఖేష్ గౌడ్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సాంపులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి జనవరి 07(ప్రజా జ్యోతి): విద్యార్థులు చిన్నతనం నుండే పోస్టల్ స్టాంప్ లపై అవగాహనా కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము వికారాబాద్ మునిసిపల్ లోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో పోస్టల్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు రోజులపాటు జరిగే ప్రత్యేక స్టాంపుల ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జనవరి 7 నుంచి 9వరకు అనంతగిరి ఫెక్స్ పేరిట తపాలా శాఖ ప్రత్యేక స్టాంపుల ప్రదర్శనను నిర్వహిస్తుందని, జిల్లా లో మొట్టమొదటి సారిగా ఫిలాసఫీ ఎక్స్ బిషన్ మూడు రోజుల పాటు ఏర్పాటు చేయడము జరిగిందని, ఎస్ ఎ రైటింగ్ ,క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగము చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు నిత్య విద్యార్థులే, నేను కూడా నిత్య విద్యార్థి మాదిరి తెలుగు, కన్నడ భాషలు నేర్చుకోవాలని ప్రయత్నం చేస్తున్నాను. మొదటగా సంస్కృతం నేర్చుకొన్నాను. సికింద్రాబాద్ డివిజన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోస్టల్ శాఖ వారి అనంతగిరి పేక్స్ పేరిట కార్యక్రమం ఎన్నో విషయాలు నేర్పిస్తుందని అన్నారు. నా పదవ తరగతిలో వున్నప్పుడు మా పెదనాన్న ఇళ్ళు ఖాళీ చేసే సమయం లో వారి దగ్గర ఒక పుస్తకం చూసి ఆశ్చర్య పోయాను. ఆ పుస్తకం లో దాదాపు 100 స్టాంప్ లు చూసి ఎన్నో విషయాలు అవగాహనా తెచ్చుకోడానికి 30 నుండి 40 రోజుల వరకు సమయం పట్టిందని , నా చిన్నతనంలో సంవత్సరములో రెండు సార్లు పోస్ట్ కార్డు, స్టాంప్ చూసే వాడినని, ఒకటి రక్ష బంధన్, రెండు దసరా పండుగలకు మా బంధువుల నుండి శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టల్ కార్డ్స్ వచ్చేవని , అప్పటికి ఇప్పటికి చాలా మార్పులు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు అందరు చిన్న తనం నుండే పోష్టల్ స్టాంపుల పై పూర్తి అవగాహనా కలిపించుకోవాలని, అందరు ఇలాంటి కార్యక్రమాలు

వీక్షించి, మీతోటి వారికి అందరికి తెలిపి ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అనంతగిరి ఫెక్స్ లోగో తపాలా శాఖ అధికారులతో కలసి ఆవిష్కరణ చేశారు. తదుపరి గత కొంత కాలం నుండి సేకరించి ఏర్పాటు చేసిన ఫిలాసఫీ ఎక్స్ బిషన్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఎం బి ప్రసాద్, శ్రీనివాష్ పోస్టల్ శాఖ సిబంది , కేశవా రెడ్డి, న్యు గీతాంజలి, మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించేందుకే అమృత్ 2.0

ఇల్లు లేని పేదలందరికీ నిష్పక్షపాతంగా ఇండ్లు ఇవ్వాలి :ఎంపి డికె అరుణ

కొడంగల్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి న్యూస్ :
ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా నిధులు మంజూరు చేసిందని మున్సిపాలిటీలో ప్రజలందరికీ అతి తొందరలోనే మంచి నీటిని అందించేందుకు కృషి చేయాలని ఎంపీ, డీకే. అరుణ అన్నారు. మంగళవారం అమృత్ 2.0

పథకం కింద కోడంగల్ కు మంజూరైన మంచినీటి ట్యాంకు నిర్మాణానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలలో అమలవుతున్నట్టే మన రాష్ట్రాన్నికి కూడా వస్తున్నాయన్నారు, గ్రామ పంచాయతీలకు , ఎన్ఆర్ఈజీఎస్, సిసి రోడ్లు, వైకుంఠ దామాలు, రైతు వేధికలకు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు అయిన నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిని ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉందన్నారు, గ్రామపంచాయతీ ఎన్నికలు అనంతరం ఎలాంటి ఆటంకం లేకుండా నిధులు వస్తాయి అన్నారు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పెద్ద ఎత్తున ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెట్టారన్నారు, కేంద్రం నుండి ఆవాస్ యోజన ద్వారా వస్తున్న నిధులు ఇందిరమ్మ ఇంటికి ఆవాస్ యోజన ద్వారా వస్తున్న ఇండ్లను జత చేసి ఇస్తున్నారన్నారు,
రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు పేరు పెట్టుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు, ఆవాస్ యోజన కింద నిరుపేదలకు ఇస్తున్న ఇండ్లను ఆ పథకాన్ని రాష్ట్రంలో అదేవిధంగా కొనసాగించాలన్నారు, గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు వేశారని ఆ కమిటీలలో ఒక పార్టీకి సంబంధించిన వారే కాకుండా అన్ని పార్టీల వారికి సంబంధించి ఉండే విధంగా కమిటీలు ఉండాలన్నారు, ఇండ్లు లేని పేదవారికి మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు ఇవ్వాలన్నారు, రాష్ట్రంలో ఇల్లు లేని వారికి ఇల్లు ఇచ్చి రాష్ట్రంలో అందరికీ ఇండ్లు ఉండే విధంగా చూడాలన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గం లో నిష్పక్షపాతంగా నిరుపేదలందరికీ ఇక్కడి నుండే పార్టీలకతీతంగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి.మున్సిపల్ %అఅ% జగదీశ్వర్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ గుప్త బిజెపి నాయకులు పున్నం చంద్ లహోటి. బిజెపి టౌన్ అధ్యక్షుడు గంటి సర్వేష్ , కౌన్సిలర్ శంకర్ నాయక్. కటకం శివకుమార్. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మునీర్ . ఎస్ఎం గౌసన్. తదితరులు పాల్గొన్నారు.

ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చేవెళ్ల జనవరి 07(ప్రజా జ్యోతి):
చేవెళ్ల నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎప్పటి వార్తలు అప్పుడు అందిస్తూ పత్రిక రంగంలో ప్రజా జ్యోతి చురుకైన పాత్ర వహిస్తుందన్నారు. పక్షపాత ధోరణి లేకుండా అటు

ప్రజలకు,ప్రభుత్వానికి, సమాచారం అందిస్తుంది అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ప్రజా జ్యోతి దినపత్రిక పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ నర్సాని రమేష్, కాంగ్రెస్ నాయకులు బలవంత్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, పోలీస్ రాంరెడ్డి, గిరిదర్ రెడ్డి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జనవరి 07 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్, రాజీవ్ గృహకల్ప, గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ పలు కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం కొరకు,పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

చేయమని కోరుతూ జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ని కోరిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.కార్పొరేటర్ జోనల్ కమీషనర్ తో మాట్లాడుతూ..డివిజన్ లోని పలు చోట్ల సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మరి కొన్ని చోట్ల చాలా ఏళ్ల క్రితం వేసిన రోడ్లు దెబ్బతినడం సమస్య తీవ్రతరంగా ఉన్నందున ఆయా కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం అత్యంత అవసరం ఉందని వివరించారు.అందుకొరకు మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి,నిధుల మంజూరు కోరుతూ వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.వారితో పాటుగా డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తాం:మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి

శేరిలింగంపల్లి, జనవరి 07 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి మార్కెట్ అభివృద్ధి చేస్తానని మేయర్ విజయలక్ష్మి అన్నారు. ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ,జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి,డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి,

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కలిసి పర్యటించారు.రూ. 4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్ బ్రిడ్జి కల్వర్ట్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ను జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి,డిప్యూటీ కమీషనర్ ముకుంద రెడ్డి తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు యుద్ధప్రాతిపధకన శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు.లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రూ.4 కోట్ల అంచనావ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించారు.అనంతరం వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి, సుందరికరణ చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు, ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులతో అనతికాలంలోనే గోపి చెరువు రూపురేఖలు మార్చుకుని ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు సిద్ధం అయ్యేలా మేయర్ గారు ఫోన్లో మాట్లాడి చర్యలు చేపట్టమని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశు ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని సూచించారు. అనంతరం గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనదారులు గుల్మోహర్ పార్క్ సిగ్నల్ వద్ద ఎదురుకుంటున్న ట్రాఫిక్ సమస్యను మేయర్ కి,ఎమ్మెల్యే కి కార్పొరేటర్ వివరించారు,
రోడ్డు వైడ్నింగ్ చేసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జోనల్ కార్యాలయం ఎదురుగ నూతనంగా చేపట్టిన ప్రధాన రహదారి రోడ్డు వైడ్నింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అల్ హెచ్ ఓ డీస్, ఈ ఎన్ సీ భాస్కర్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఎస్ సీ శంకర్, ఈఈ దుర్గా ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్,మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు హబీబ్ భాయ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొండల్ రెడ్డి, పురం విష్ణువర్ధన్ రెడ్డి,రాంచందర్,పవన్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజాపాషా, రాజు, లాల, మోహిద్, అజీమ్, రాంచందర్,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజా అమ్మితే జైలుకే: ఎస్సై

సంగారెడ్డి జనవరి 07 (ప్రజా జ్యోతి)
రాయికోడ్ మండల పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై నారాయణ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు అన్నారు. చైనా మాంజా అమ్మే వారు దుకాణాలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. చైనా మాంజా అమ్మే వారితో పాటు వినియోగించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. చైనా మాంజాతో మనుషులతో పాటు వాహనదారులకు, పక్షులకు ప్రమాదం పొంచి ఉందని అవగాహన కలిగి ఉండాలని అన్నారు.మండలంలో ఎవరైనా చైనా మాంజా విక్రయాలు జరిపినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్లో గాని లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించండి

షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు
జాతీయ రహదారుల భద్రతా మహోత్సవాలు
పరిశ్రమలలో పనిచేస్తున్న వాహనాల డ్రైవర్లకు సూచనలు

నందిగామ, జనవరి 07(ప్రజాజ్యోతి):
రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని, ప్రమాదాల నివారణకు ప్రతి డ్రైవర్, ప్రతి వాహనదారుడు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని

షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు అన్నారు.మంగళవారం జాతీయ రహదారుల రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా ఈ ప్రాంతంలోని అనేక పరిశ్రమల్లో వాహనాలకు సంబంధించి డ్రైవర్గా పనిచేస్తున్న వారికీ ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసులు కార్యక్రమాన్ని ఉద్దేశించి వారితో మాట్లాడుతూ.. ప్రమాదాలు ఎక్కువగా జరిగే పరిస్థితులను అర్థం చేసుకొని అందుకు కారణాలను చర్చించారు. హైవే ప్రమాదాల వల్ల చాలామంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రమాదాల నివారణకు కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు. గరిష్ఠ వేగపరిమితిని అమలుచేయాలని, అధికవేగంతో ప్రయాణించే వాహనాను సీసీటీవీల ద్వారా గుర్తించి జరిమానాలను విధించాలన్నారు. ప్రమాదకరమైన మలుపులు, స్కూల్ జోన్లు, రోడ్డు పనులు జరుగుతున్న ప్రాంతాలలో హెచ్చరికల బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు క్వాలిటీని మెరుగుపరుస్తూ ఎప్పటికప్పుడు గుంతలను సరిచేయాలని చెప్పారు. సీట్బెల్ట్, హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినా ప్రాణ నష్టం నివారించవచ్చని, వీటిని కచ్చితంగా పాటించేలా చర్యలు చేపట్టాలని వారు స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్లకు అవగాహన సదస్సులు, శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. హైవేలపై అత్యవసర మెడికల్ సెంటర్లు ఏర్పాటుచేయడం, ప్రమాదాలు జరిగిన వెంటనే వైద్యం అందించేందుకు ఆంబులెన్స్ సేవలను అందుబాటులో ఉండాలని కోరారు. కీలక ప్రాంతాలలో సీసీటీవీ మానిటరింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరంతరం డ్రంకెన్డ్రైవ్ తనిఖీలు నిర్వహించాని ఇందులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి కి కొత్త కుర్మ శివకుమార్ శుభాకాంక్షలు

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి07(ప్రజా జ్యోతి)
నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలుసు కొని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి నూతన ఆంగ్ల సంవ త్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

తిమ్మపూర్ ని గ్రామ పంచాయితీ ఏర్పాటుకై ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల రూరల్, జనవరి 7, ప్రజా జ్యోతి:
జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామ ప్రజలు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ రఘురాముల కోట

హామ్లెట్ గ్రామం ఒక గ్రామ పంచాయతీ గా ఉన్నాయని, రఘురాముల కోట యందు అన్ని వర్గాల కుల సభ్యులు ఉన్నారని,తిమ్మాపూర్ గ్రామంలో 600 వరకు ఒక ఎస్సీ జనాభా మాత్రమే ఉందని ప్రజలకు అందుబాటులో ఉంటుంది అని తిమ్మాపూర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేసిన తిమ్మాపూర్ గ్రామ ప్రజలు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు .

ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

కొడిమ్యాల,జనవరి 07,(ప్రజాజ్యోతి): ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2024 లో మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు.కరీంనగర్ జిల్లాలో

డా.బి.ఆర్ అంబెద్కర్ స్టేడియంలో ఈనాడు దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అండర్19 బాలికల విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో జి.రిషిక మొదటి స్థానంలో,ఏ.లావణ్య రెండో స్థానంలో విజేతగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణు విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించాడు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జయపాల్, ప్రమోద్,బాలకృష్ణారెడ్డి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...

-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

కొడిమ్యాల,జనవరి 07,(ప్రజాజ్యోతి): మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నాడు.మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్

కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ముందుగా అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా వేదికపై నాకోసం నాయకులు కూర్చున్నారంటే కేవలం నేను కొడిమ్యాల ముద్దుబిడ్డను కావడమే.విద్యను అందించడంలో ఆల్ఫోర్స్ సంస్థలను నెలకొల్పి మెట్రో నగరాల్లో ఉన్న విద్యా సంస్థలకు దీటుగా దేశంలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్న సంస్థ అల్ఫోర్స్ విద్యాసంస్థలని గుర్తింపు వచ్చిందని,ఇకపై రాజకీయ సేవ చేయాలనే ఉద్దేశంతో పక్క ప్రణాళికతో పోటీలో ఉన్నానని,కొడిమ్యాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు.పుట్టి పెరిగిన ఊరైన కొడిమ్యాలను దత్తత తీసుకొని రాష్ట్రంలో గుర్తుండే విధంగా అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రేకొండలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో రైతు మృతి..

యువకుడికి త్రుటిలో తప్పిన ప్రాణాపాయం... ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై బండి రాజేష్..

చిగురుమామిడి జనవరి 07(ప్రజాజ్యోతి)

:ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే పోలీసులు గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.రేకొండ గ్రామానికి చెందిన గంధ్రత్ భీమయ్య(55) అనే రైతు తన వ్యవసాయ పనుల నిమిత్తం తీసుకువచ్చిన ట్రాక్టర్ డబ్బాను రేకొండ పరిధిలోని బండారిపల్లెకు చెందిన వెంకటయ్య అనే రైతుకు అప్పగించి తిరిగి ట్రాక్టర్ ఇంజన్ తో వస్తుండగా శివారులోని రాయిని చెరువు మత్తడి వద్ద ప్రమాదవశత్తు అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది.ఈ ఘటనలో భీమయ్య అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతి చెందాడు.ట్రాక్టర్ పై ఉన్న పక్క రాష్ట్రానికి చెందిన వలస వచ్చిన మరో పిల్లాడికి త్రుటిలో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.ట్రాక్టర్ బోల్తా పడుతుండగా ట్రాక్టర్ పైనుంచి దూకడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు.ప్రమాదం జరిగిన వెంబడే అక్కడే ఉన్న రైతులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.హుటా హుటానా అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి,స్థానికుల నుండి వివరాలు అడిగి తెలుసుకొన్నారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.మృతుడికి భార్య,వివాహము అయిన ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి... కోటీశ్వర్లు అవ్వాలి: మెప్మా పిడి వేణుమాధవ్

జమ్మికుంట, జనవరి7,ప్రజాజ్యోతి :
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక బలోపేతం కోసం మహిళలు ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్లను మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ లు సందర్శించారు. మహిళలు నెలకొల్పిన యూనిట్లను పరిశీలించి, యూనిట్ల లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే సదుద్దేశంతో మహిళలు వారు తీసుకున్న మహిళా సంఘాల రుణాల ద్వారా ఒక యూనిట్ ను ఏర్పాటు చేసుకొని, ఆ యూనిట్ నుండి ఆర్థికంగా ఎదగలన్నారు. ముందుగా వీధి వ్యాపారులకు నిర్మించిన వెండింగ్ జోన్స్ ప్రదేశాలను సందర్శించారు. వీధి వ్యాపారుల క్యాంప్ ను పిడి వేణుమాధవ్ సందర్శించారు. వీధి వ్యాపారులు విధిగా లోన్ తీసుకొని కట్టుకోవాలని అన్నారు. వీధి వ్యాపారులు ఋణాలు తీసుకున్న మాదిరిగానే, ఇన్స్యూరెన్స్ కూడా విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మానస, డి.ఈ.ఓ సతీష్, సిఎల్ ఏర్పిలు మంజుల, జ్యోతి, అర్పిలు అభేదా

భాను విజయ, సరళ, అనూష, మాలతి, లత, షాహీన్ లతో పలువురు వీధి వ్యాపారులు, మహిళలు పాల్గొన్నారు.

మాట తప్పిన సిఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి, జనవరి 7 (ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా విషయంలో మాట మార్చి మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చొప్పదండిలో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇప్పటికే ఒక్కో ఎకరానికి రూ. 17,500 బాకీ పడి,

ఇప్పుడు సంవత్సరానికి రూ. 12000 మాత్రమే రైతు భరోసా ఇస్తామని మాట తప్పిన రేవంత్ సర్కార్ పై మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు.నువ్వు ఎకరానికి 17500 రూపాయలు ఒక్కో రైతుకి అప్పు ఉన్నావ్ అది నువ్వు తీరుస్తావా నీ అయ్య తీరుస్తాడా చెప్పాలన్నారు. ఈరోజు ఐతే 10,000 తాను వచ్చినంక 15,000 వేస్తాను అని జనం సాక్షిగా మాట్లాడిన నువ్వు నేడు మాట తప్పడం రైతులని, ప్రజలని ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు.ఆనాడు నీ పార్టీ ప్రభుత్వం లోకి రావడానికి ఎన్నో మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలని మభ్యపెట్టి ఓట్లు వేపించుకొనినేడు రైతులని మోసం చేస్తున్న రేవంత్ రెడ్డివెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు.నాడు 5000 బిచ్చం వేస్తున్నావా, నేను అధికారంలోకి వస్తే ఎకరానికి 7500 ఇస్తాను అని మాట్లాడి నేడు 6000 మాత్రమే ఇస్తానుఅని సిగ్గు తప్పి మాట్లాడడం చాలా బాధకరమన్నారు.రైతు రుణమాఫీకి రామ్ రామ్ చెప్పినవ్ 2014 ముందు ఆంధ్ర పాలకుల చేతులో రాష్ట్రం ఉన్నపుడు ఎట్ల ఐతే ఎరువుల కొరత ఉండెనో నేడు మళ్ళీ రాష్ట్రంల ఎరువుల కొరత తెప్పించినావ్ సరే రైతు బందు అయినా మాట ప్రకారం చేస్తావేమో అని చివరి వరకు రైతులు నీ మీద నీ మాటమీద నమ్మకం పెట్టుకుంటే నేడు దాన్ని కూడా వమ్ము చేసినవ్ రైతుల ఆగ్రహాన్ని ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉండాలని అన్నారు. నీ ఈ తప్పుడు పరిపాలనని తిప్పికొడతామన్నారు.ఒక్క రైతుకు 17500 అప్పు ఉన్నావ్ రేవంత్ రెడ్డి అవ్వి ఎప్పుడు తిరుస్తావో నువ్వు మాట ఇచ్చినట్టు ఎప్పటి నుండో 15000 ఎప్పటి నుండి ఇస్తావో తెలంగాణా ప్రజానీకానికి సమాధానం చెప్పాలన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో ప్రజల సాక్షిగా మాట ఇచ్చి నేడు మాట తప్పడాన్ని ఏం అనాలో కూడా అర్థం కాని పరిస్థితి ఉందని చెప్పారు. ఒడ్డెక్కెదాకా ఓడ మల్లన్న, ఒడ్డెకినాక బోడ మల్లన్న అనే సామెత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సరిగ్గా సరిపోతుందని పేర్కొన్నారు. ఆనాడు ఏ రైతులని ఐతే ఓట్ల కోసం మోసపూరిత మాటలు చెప్పి నీ వెనక తిప్పుకోని ఓట్లు వేసినా ఈరోజు ఇట్ల మోసం చేసినవో ఆ రైతులే ఊర్లోకి వస్తే ఊరికించుకుంట కొడుతారని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి మాచర్ల వినయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు నలుమాచు రామకృష్ణ, మాడూరి శ్రీనివాస్, మహేష్ , మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం చుక్కా రెడ్డి, నాయకులు బంధారపు అజయ్ కుమార్, కొత్త గంగారెడ్డి, సిపెల్లి గంగయ్య, వెల్మ నాగిరెడ్డి, కొత్తూరు రాజేందర్, కర్ర శ్రీనివాస్ ,చిన్నారెడ్డి , వడ్లూరి భూమయ్య, మారం యువరాజ్ ,గాండ్ల లక్ష్మణ్, పిడుగు తిరుపతి, సుద్దాల శ్రీనివాస్, ఉస్కమల్ల మధు, సింగిరెడ్డి ప్రవీణ్, మాచర్ల రవీందర్ ,మహేందర్, సత్తు తిరుపతి, నరసయ్య ,మల్లేశం జిల్లాల నరేష్ , నరేష్ రావణ్, ముద్దం కుమార్, పెద్దెల్లి అనిల్, మావురం మహేష్, అనిల్, మల్లికార్జున్, మల్లన్న పల్లె స్వామి ,కొమురయ్య, చంద్రయ్య ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన సురక్ష రబ్బరు ట్యూబులు వెంటనే మార్చుకోవాలి

- తెలంగాణ వంటగ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి పి.వి.మదన్ మోహన్

హుజురాబాద్, జనవరి 7, ప్రజా జ్యోతి :
వంటగ్యాస్ వాడకం దారులు కాలం చెల్లిన సురక్ష రబ్బరు ట్యూబులు వెంటనే మార్చుకోవాలని తెలంగాణ వంటగ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి, హుజూరాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీస్ అధినేత పి.వి. మదన్ మోహన్ కోరారు. సోమవారం రాత్రి హుజూరాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీలో షోరూం స్టాప్ డెలివరీ సిబ్బందికి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏజన్సీ ద్వారా కస్టమర్లకు అందిస్తున్న గ్యాస్ సిలిండర్లు, కస్టమర్ల భద్రత కొరకు చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. భారత ప్రభుత్వ పెట్రోలియం మంత్రిత్వ శాఖ గత ఎప్రిల్ నుండి అన్ని ఆయిల్ సంస్థలు యల్పీజి వాడకం దారులకు ప్రాథమిక భద్రతా చర్యలు, బేసిక్ సేఫ్టీ చెక్స్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా డెలివరీ బాయ్ కస్టమర్ ఇంటిని సందర్శించి ఎనమిది అంశాలతో కూడిన ప్రశ్నావళితో వంటగ్యాస్ స్థితిగతలపై పరిశీలన జరిపే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. డెలివరీ సిబ్బందికి ఆయిల్ కంపనీలు కొంత ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్నాయని వివరించారు . ఈ వెసులుబాటు డిసెంబరు నెలతో ముగిసిందని తెలిపారు.ఇందులో ముఖ్యంగా "సురక్ష రబ్బరు ట్యూబ్" కాలపరిమితి ఐదు సంవత్సరాలు అని, పరిమితి దాటిన రబ్బరు ట్యూబులు విధిగా మార్చుకోవాలని వినియోగదారులకు సూచించారు. ఏదేని లీకేజ్ సమయంలో టోల్ ఫ్రీ నంబరు 1906 సమాచారం అందించాలని కోరారు. ఒకే కంపెనీకి చెందిన సిలిండర్లు రెగ్యులేటర్ వాడడం, ఈకేవైసి, ఇతర ప్రాథమిక భద్రతా చర్యలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అయితే చాలా మంది కాలపరిమితి దాటిన సురక్ష రబ్బరు ట్యూబులు వాడుతున్న కస్టమర్లు వున్నారని వారు వెంటనే కొత్త సురక్ష రబ్బరు ట్యూబ్ పొంది ప్రమాద భీమాకు అర్హత పొందాలని సూచించారు. కస్టమర్లకు అందించే రబ్బరు ట్యూబ్ పై తయారీ తేది, కాలపరిమితి ముద్రించబడి వుంటుందని దానిని పరిశీలించి రబ్బరు ట్యూబ్ మార్చుకోవచ్చని అన్నారు. మార్చి చివరి నాటికి ఆయా ఏజన్సీలలో గ్యాస్ తీసుకునే వారందరికి కాలపరిమితి దాటిన సురక్ష రబ్బరు స్థానంలో కొత్త రబ్బరు ట్యూబ్ అందించి ప్రమాద రహిత కిచెన్లుగా తీర్చిదిద్దాలని ఆయిల్ కంపనీలు చూస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రతి కస్టమర్ బుక్ చేసిన మరుసటిరోజు సిలిండర్ అందించేలా డెలివరీ సిబ్బంది చూడాలని సిలిండర్ అందించే సమయంలో ప్రీ

డెలివరీ చెక్, సీలు తీసి ఓ రింగు ఉందా లేదా, నాణ్యమైనదా లేదా, కస్టమర్ కోరితే సిలిండర్ తూకం వేసి సిలిండర్ గ్రాస్, వేయిట్, టేర్ వేయిట్ అంటే సిలిండర్ బరువు అందులో నింపిన గ్యాస్ బరువును చూపి కస్టమర్లను సంతృప్తి పరచాలని డెలివరీ సిబ్బందికి ఆయన సూచించారు. వినియోగదారులతో మర్యాదగా నడుచుకోవాలని, ఈకేవైసి ప్రతి కస్టమర్ ఐఓసియల్ ఆప్ ద్వారా స్వయంగా కానీ, డెలివరీ బాయ్ ఆప్ ద్వారా చేసుకునేలా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, వినియోగదారులు మొండయ్య, ఒల్లాల రమేశ్, కరాటే రమేశ్, సిబ్బంది పవన్, శరత్, భరత్, సరిత, భరత్ రెడ్డి, కనకయ్య, చిరంజీవి, ప్రభు, దామోదర్, కుమార్, భాస్కర్, ప్రశాంత్, నర్సయ్య, రాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

విస్డం హైస్కూల్ 2025క్యాలెండర్ ను ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని పిలుపు క్రమశిక్షణతో చదివితేనే ఉన్నత శిఖరాలకు..

చిగురుమామిడి జనవరి 07(ప్రజాజ్యోతి):
విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 2025నూతన సంవత్సర క్యాలెండర్ ను పాఠశాల యజమాన్యంతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని చెప్పారు.విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూనే క్యాలెండర్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థిని,విద్యార్థులందరు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ,రోజువారీ కార్యక్రమాలను విధిగా నిర్వర్తించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య,పాఠాశాల ప్రధానోపాధ్యాయులు నీలి శ్రీనివాస్,హుస్నాబాద్ నియోజక వర్గ స్పోర్ట్స్ ఇంచార్జ్ వెన్న రాజు,స్పోర్ట్స్ కోచ్ క్రిష్ణ,ఓపెన్ జిమ్ సప్లయర్ కొడముంజ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కదంబపూర్ గ్రామంలో నూతన కమిటీ

సుల్తానాబాద్ జనవరి 7 (ప్రజా జ్యోతి)
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రాష్ట్ర నాయకులు గుండ థామస్ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ అనుబంధ కమిటీలను సుల్తానాబాద్ మండలంలోని కదంబపూర్ గ్రామంలో నియమించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రుద్రారం శ్రవణ్ ఎంఎస్పి మండల అధ్యక్షుడు కనకం శంకర్ ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షుడు ఇంజపూరి వివేక్ ఈ సందర్భంగా కనకం శంకర్

మాట్లాడుతూ మాదిగ కులాలను ఏకం చేసేందుకే గ్రామాలలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా ఆరేపల్లి తిరుపతి ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి అమర్ ఎంఎస్పి గ్రామ అధ్యక్షుడు కొమ్ము ఓదెలు ప్రధాన కార్యదర్శిగా ఆరేపల్లి అశోక్ గ్రామ ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షులు చిట్యాల శివ ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి లక్ష్మణ్ తో పాటు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం

చొప్పదండి, జనవరి 7 (ప్రజా జ్యోతి):
పట్టణంలో ఇటివల అనారోగ్యంతో కొత్తూరు స్వామి మృతి చెందారు. కాగా మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్,రాజేందర్ రెడ్డి,గుంటి మల్లయ్య,కడారి శంకర్, మావురపు రాములు,కనుమల్ల రాజశేఖర్,యామతిరుపతి, పాలురి ప్రసాద్, బొడిగె తిరుపతి, అజయ్ బాబు,రాజేందర్,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

మర్రివానిపల్లి లో ఉచిత పశు వైద్య శిబిరం

ఇల్లందకుంట,జనవరి7,ప్రజాజ్యోతి :
ఇల్లందకుంట మండలంలోని మర్రివానిపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు..ఈ వైద్యశిబిరం లో ఎదకురాని, చూడి నిలువని, గర్భకోశ వ్యాధులు ఉన్న పాడి పశు

వులకు పశు వైద్యాధికారులు పరీక్షించి ఉచితంగా మందులు రైతులకు మందులు అందించారు. పశు వైద్య శిబిరానికి 87 పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.. చిన్న దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ సత్యప్రసాద్ రెడ్డి, ఉమ్మడి జమ్మికుంట మండల పశువైద్యాధికారులు డాక్టర్ విజేందర్ రావు, డాక్టర్ రాజ్ కుమార్, గోపాలమిత్ర సూపర్వైజర్ మహమ్మద్ జానీ పాషా, గోపాల మిత్రులు కోడం శ్రీనివాస్, తిరుపతి, రాజ్ కుమార్, మహేందర్ రైతులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి

హుజురాబాద్, జనవరి 7, ప్రజా జ్యోతి :
ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని హుజురాబాద్ లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నామని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ లోని సైదాపూర్ మూల మలుపు వద్ద రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని ఆయన అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఎంతో జాగ్రత్తగా నడపాలని, ముఖ్యంగా మత్తు పదార్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదల సంఖ్య చాలావరకు తగ్గించవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీటు బెల్టు వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే వెహికిల్స్ సీజ్ చేయడంతోపాటు వారి లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ పట్టణ సీఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, ఎస్సై యునెస్ అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజ అమ్మితే చర్యలు తప్పవు

- హుజురాబాద్ పట్టణ సీఐ తిరుమల గౌడ్

హుజరాబాద్, జనవరి 7, ప్రజా జ్యోతి :
గాలిపటాల విక్రయదారులు చైనా మాంజా అమ్మితే చర్యలు తప్పవని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం పలు కిరాణాల్లో తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ సమీపిస్తుండడంతో చాలామంది గాలిపటాలను ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుండడంతో ముందస్తుగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. చైనా మాంజలు ఉపయోగించడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతాయన్నారు. కొన్ని సందర్భాల్లో మాంజాతో ప్రజలతో పాటు పక్షుల ప్రాణానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా గాలిపటాలు ఎగరవేసే సమయంలో పక్షులు గాలిపటం సమీపంలోకి వచ్చినప్పుడు మాంజాలు వాటికి తాకి మరణించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన మాంజాను హుజురాబాద్ లో అమ్మకం చేస్తే వారిపై కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యునస్ అహ్మద్ అలీ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

కల్లూరు జనవరి 07(ప్రజా జ్యోతి) : పట్టణంలోని డాక్టర్ మాధవి ప్రసూతి ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మంగళవారం ఆకస్మిక

తనిఖీ చేశారు.ఆసుపత్రిలో పలు రికార్డులు,స్కానింగ్ రూమ్, ఆపరేషన్ థియేటర్ పరిశీలించారు.ఆసుపత్రిలో సాధారణ కాన్పులు పెంచి సీజేరియన్ సెక్షన్లు తగ్గించాలన్నారు.లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని తెలియజేశారు.తగిన కారణం లేకుండా అబార్షన్లు చేయరాదని, నిభందనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వైద్యురాలు డాక్టర్ మాధవికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సీతారాం,వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నా ను జయప్రదం చేయండి

కే నరేంద్ర, కె నాగేశ్వరరావు.

కారేపల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్రంలోని ఆశా వర్కర్లకు రు 18,000 పిక్స్డ్ వేతనం ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ (%జ×ఖ%) రాష్ట్ర కమిటీ

పిలుపులో భాగంగా జనవరి 10వ తేదీన ఎమ్మెల్యేల ఇండ్ల ముందు జరిగే ధర్నా ను ఆశా వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు.సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లోమంగళవారం యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారికి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్డ్ వేతనం ప్రకటించాలని లేనియెడల దశల వారి ఆందోళన చేపడుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ కమల, ఆశా వర్కర్ సీనియర్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధా, మండల కార్యదర్శి కళ్యాణి, కుమారి, సరస్వతి,పద్మ,సుజాత,అచ్చమ్మ,ఈసాల ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

ఏఐకేఎంఎస్ అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి వెంకటరామిరెడ్డి, వై ప్రకాష్.

కారేపల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి:
కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఎస్ కే యం జాతీయ నాయకులు జగత్ సింగ్ దలైవాల్ గత 43 రోజులుగా టంగురు జిల్లాలో ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది .అయినా కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందదని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బంజూరి వెంకటరామిరెడ్డి, వై ప్రకాష్ లు అన్నారు. మంగళవారం సింగరేణి మండల

కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగత్ సింగ్ దలైవాల్ కు మద్దతుగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రంలో జనవరి 8వ 9వ తారీకులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరుగుతుంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ సగం మందికి కాలేదు, రైతు భరోసా ఎకరానికి 15000 ఇవ్వలేదు, వ్యవసాయానికి పంటల భీమా లేదు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వలేదు, రైతు భరోసా కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి, రైతు మరణిస్తే 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి. ఈ హామీలు అమలు చేయకపోతే అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ కే కాసిం, జిల్లా సహాయ కార్యదర్శి పోలే పొంగు నాగయ్య, కోశాధికారి మాతంగి రామస్వామి, జిల్లా నాయకులు శీలం సుదర్శన్, చెరుకుపల్లి వీరయ్య, దొండేటి వెంకటయ్య, తోట చిన్న అప్పారావు, గొర్రెపాటి వీరస్వామి, అత్య పుల్లయ్య, కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి,బడే తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల సందర్భంగా స్వీట్ పంపిణి

ఇల్లందు/ జనవరి 7, (ప్రజాజ్యోతి) :
రాజస్థాన్ అజ్మీర్ దర్గా 813వ ఉర్సు షరీఫ్ ఉత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రముఖ కూరగాయల వ్యాపారి యాకుబ్ సేటు కుమారులు స్వీట్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా యాకుబ్ సేటు కుమారులు మాట్లాడుతూ ప్రతి ఏడాది రాజస్థాన్ అజ్మీర్ దర్గా ఉత్సవాలను పురస్కరించుకొని స్వీట్ పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాకుబ్ సేటు కుమారులు గౌస్, జానీ, ఖాజా, కాంగ్రెస్ నాయకులు కోటగిరి దన్ రాజ్, అడ్వకేట్ కలవల సుధాకర్, వ్యాపారులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ ముఖేష్ ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి

టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
జాతీయ మీడియా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను పాశవికంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలతో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... 120 కోట్ల రూపాయల రోడ్డు కాంట్రాక్ట్ పనిలో జరుగుతున్న అవినీతిని వార్త రూపంలో బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవికంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్ లో డెడ్ బాడీని దాచి పెట్టడం బాధాకరం అన్నారు. వృత్తి పరంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ అవినీతిని బయటపెట్టె జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.టి.వి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, వీడియో జర్నలిస్టు అధ్యక్షులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షుడు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ

కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, టెంజూ నగర కార్యదర్శి కరీష అశోక్, సాయి, శ్రీనివాస్, నగేష్, వెంకటేశ్వర రెడ్డి, మోహన్, వెంకటేశ్వర్లు, బాబు, రాజేంద్రప్రసాద్, కృష్ణారావు, మక్కా రవీందర్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే ప్రధాన ఎజెండా

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయత పథకాలను ఈ నెల జనవరి 26 వ నుంచి అమలు చేయడానికి శ్రీకారం చుట్టింది దాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబరాలను జరపని ఆదేశించింది
అదేశానుసంగా మంత్రివర్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంచుతూ. సంబరాలు జరుపుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుకు న్యాయం జరగాలని ఉద్దేశంతో రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది అది చూసి ఓర్వలేని బీఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తుంది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో రైతుల కోసం 85 వేల కోట్లు ఖర్చు పెడితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 53 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిందని అది మరిచి కారు పువ్వు ఆ రెండు ఒకటే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చితే దాన్ని సరిదిద్దుకుంటూ కాంగ్రెస్ రాష్ట్ర

ప్రభుత్వం అప్పులకు వడ్డీనే 6000 కోట్లు చెల్లిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు, ఉ పముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు ఒక క్రమబద్ధమైన ప్రణాళిక వేసుకొని రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతుంటే ఆ అభివృద్ధిని చూసి తట్టుకోలేని బీఆర్ఎస్ బిజెపి ప్రజలకు తప్పుడు సంకేతాన్ని అందిస్తున్నారు ఇది మీకు తగదని హెచ్చరించినారు..అనంతరం మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించి జిల్లా ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటి మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, జిల్లా మహిళా,కిసాన్,ఓబీసీ ,ఏ స్సీ ,మైనారిటీ సెల్,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ వై పాషా, జిల్లా ఓబీసీ సెల్ ఉ పాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ,నగర %యాదీజ%, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, కొంటెముక్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి, బొజ్జెడ్ల సత్యనారాయణ,గడ్డం వెంకటయ్య,వాసిం,మహమూద్, సంపటం నరసింహరావు, ఏలూరి రవి కుమార్, దొడ్డా ప్రవీణ్, కిలారి అనిల్,జెర్రిపోతుల అంజనీ కుమార్,బచ్చలికూర నాగరాజు,బోయిన వేణు, అభిరామ్,ముజాహిద్దీన్,ఫరీద్ ఖాద్రి,చంద్రం,బెజ్జం గంగాధర్,సురేష్ నాయక్, జాని, బడేమియా,భద్రకాళీ, ప్రతిభారెడ్డి, జ్యోతి,రమాదేవి,లక్ష్మి,భవాని,సమీరా,పర్వత శ్రీను, కొలిపొంగు రమేష్,ఏదునూరి సీతారాములు,కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, కిలారి మనోహర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టును హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

ఇల్లందు/ జనవరి 7, (ప్రజాజ్యోతి) :
ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఓ కాంట్రాక్టర్ అవినీతిని వెలికి తీసినందుకు ఎన్డీటీవీ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాషవికంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ముకేష్ చంద్రకర్ హత్యను ఖండిస్తూ ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంట్రాక్టు పనులు చేయకుండా బిల్లులు తీసుకుంటున్న కాంట్రాక్టర్ పై వరుస కథనాలు రాయడంతో కక్షపూరితంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను తక్షణమే జర్నలిస్టును హత్య చేయడం జరిగిందన్నారు. జర్నలిస్ట్ హత్యలో ఎంతటి వారు ఉన్న కానీ చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సరికొండ ప్రసాద్, మాటేటి మధు, బత్తుల రాధాకృష్ణ, శనిగరపు రాజేష్, శేషయ్య, దాస్యం సురేంద్రబాబు, చాగర్ల సంతోష్, గంట మహేందర్, సాధనపల్లి వివేకానంద, ఏఎస్ రావు, చాంద్ పాషా, గౌరిశెట్టి విజ్ఞాన్, పాశం రాకేష్,

సలీం పాషా, పోరండ్ల సునీల్, అబ్బూరి డానియల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి

కల్లూరు జనవరి 07(ప్రజా జ్యోతి): రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో

ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని,రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. వాహనాలను క్రాస్ చేసే సమయంలో అప్రమత్తతో ఉండాలని ఆయన కోరారు.మూల మలుపుల వద్ద వేగనియంత్రణ అవసరమని,సూచిక బోర్డులను ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆమె కోరారు.రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వలన అనేక ప్రమాదాలు సంభవిస్తే అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు.రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి షీల్డ్ బహుకరించారు. వ్యాసరచన పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని ఆర్టీసీ సత్తుపల్లి డిపో వారు అందించారు. అనంతరం ఎంఈఓ నివేదిత మాట్లాడుతూ విద్యార్థులు మరి ముఖ్యంగా రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు.వేగ నియంత్రణతోనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి బయటపడవచ్చు అని ఆమె విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి,ఎంఈఓ నివేదిత,పాఠశాల ఉపాధ్యాయులు విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

దమ్మపేట/ జనవరి07(ప్రజాజ్యోతి):
ఎన్నికల మెనిఫెస్టో లో అనేక వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను తుంగలో తొక్కిందని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి

రాము,పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ లు విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కూలీలందరికి 12 వేల భృతిని ఇస్తామని హామి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారం చేపట్టాక ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో నామమాత్రంగా ఇస్తామని ప్రకటించడం కాంగ్రెస్ ప్రభుత్వ మోసకారితనానికి నిదర్శనమని అన్నారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామని,12 వేలుగా ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు అమాయక రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పి, రైతు భరోసా 15 వేలు ఇవ్వాల్సిందేనని ఎంఎల్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సంపూర్ణ రుణమాఫీ, రైతు కూలీలకు, మూడు ఎకరాల లోపు ఉన్న పేద రైతులకు 12 వేల రుపాయల ప్రోత్సాహకాలను అమలు చేసి, కౌలు రైతులకు రైతు భరోసాను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామిలను నిలబెట్టు కోవాలని సవాల్ విసిరారు. ఈ సమావేశం లో సిపిఐ ఎంఎల్ పార్టీ మండల నాయకులు ఊకే అప్పారావు, కాక రమేష్, తాటి సత్యం, చాప ముత్యాలరావు, ఏఐయూకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు, వాడే గిరి, లింగాలపల్లి పంచాయితీ మాజీ సర్పంచ్ వాడే జయ, కాక రాజు, సోయం లక్ష్మయ్య, సోయం నాగేశ్వరరావు, తాటి నారాయణ తధితరులు పాల్గొన్నారు.

అన్నప్రాసన వేడుకలలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా. ..

దమ్మపేట/ జనవరి07(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని అర్బన్ కాలనిలో మంగళవారం జరిగిన తిరువీధుల జేమ్స్ మనవడి అన్నప్రాసన వేడుకలలో మాజీ ఎమ్మెల్యే,



బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు,మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా, మాజీ వార్డు సభ్యులు కౌలూరి నాగేశ్వరరావు, యువనాయకులు రూపా రాంబాబు తధితరులు పాల్గొన్నారు .

జూదరులకు ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి కౌన్సిలింగ్

దమ్మపేట/ జనవరి07(ప్రజాజ్యోతి):
దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు సంవత్సరాల కాలంలో పేకాట, కోడిపందేల కేసులలో నిందుతులకు దమ్మపేట స్టేషన్ ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జూదరులను ఉద్దేశిస్తూ ఎస్ఐ మాట్లాడుతూ జూదం కేసులలో నిందితులుగా ఉన్న సుమారు 80మందిని మంగళవారం స్థానిక స్టేషన్ ఆవరణలో హాజరుపర్చామని, రాబోయే సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని స్టేషన్ పరిధిలో జూదానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. మరలా భవిష్యత్తు లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచి బైండోవర్ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటికకు దారేది

కబ్జాదారులతో కనుమరుగైన స్మశాన మార్గం
స్మశానానికి మార్గం కోసం తహసిల్దార్ కి వినతిపత్రం

అశ్వాపురం/ జనవరి 7, (ప్రజా జ్యోతి) :
అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్తులు ఎవరైనా మరణిస్తే స్మశాన వాటికకు వెళ్ళుటకు సరైన దారి లేక అష్ట కష్టాలు పడుతున్నమంటూ సరైన రహదారి ఏర్పాటు చేయాలని మంగళవారం తహసిల్దార్ స్వర్ణ కు అశ్వాపురం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మండల రెవిన్యూ నక్షాలో దారి ఉన్నప్పటికీ, ఆ దారి కొంతమంది చేతిలో కబ్జాకు గురికావడం వల్ల,

వెళ్లే దారి సరిగా లేక ఎస్సీ కాలనీ, కాల్వ బజార్, చిన్న తండా, మల్లమ్మ సెంటర్ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తహసిల్దార్ సర్వేయర్ తో సర్వే చేయించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి దారి ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ, బి ఆర్ ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గద్దల రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్దల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన నిన్ను రైతులు గద్దె దించడం ఖాయం

మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ కే దక్కుతుంది: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

రైతులకు ఇస్తానన్న రైతు భరోసా 15వేల రూపాయలు ఇచ్చేవరకు నిరసన కార్యక్రమాలు చేపడతాం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 07 (ప్రజా జ్యోతి): ఎన్నికల ముందు రైతు భరోసా పథకం పేరుతో

రైతులకు ఇస్తానన్న 15వేల రూపాయలు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తూ మాట తప్పిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా సహాయం 15 వేల నుండి 12 వేల రూపాయలు కుదించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ తహసిల్దార్ కార్యాలయం ముందు మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల రైతులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట మాట మార్చి మోసం చేసిందని ఇప్పటికే ఒక్కో ఎకరానికి రూ. 17,500 బాకీ పడి,ఇప్పుడు సంవత్సరానికి రూ. 12000 మాత్రమే రైతు భరోసా ఇస్తామని మాట తప్పిన రేవంత్ ప్రభుత్వం వెంబడే దిగి పోవాలని ఆయన డిమాండ్ చేశారు. నువ్వు ఎకరానికి 17500 రూపాయలు ఒక్క రైతుకి అప్పు ఉన్నావ్ అది నువ్వు తీరుస్తావా నీ ప్రభుత్వం తీరుస్తుంద అని ఆయన ప్రశ్నించారు. ఆరోజు ఐతే 10,000 నేను వచ్చినకా 15,000 వేస్తాను అని జనం సాక్షిగా మాట్లాడిన నువ్వు నేడు మాట తప్పడం రైతులని ప్రజలని ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఆయన అన్నారు. ఆనాడు నీ పార్టీ ప్రభుత్వంలోకి రావడానికి ఎన్నో మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలని మభ్యపెట్టి

ఓట్లు వేపించుకొనినేడు రైతులని మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చెయ్యాలి అని ఆయన మరోమారు డిమాండ్ చేశారు. నాడు 5000 బిచ్చం వేస్తున్నావా, నేను అధికారంలోకి వస్తే ఎకరానికి 7500 ఇస్తాను అని మాట్లాడి నేడు 6000 మాత్రమే ఇస్తాను అని సిగ్గు తప్పి మాట్లాడడం చాలా బాధకరం అని అన్నారు.రైతు రుణమాఫీకి రామ్ రామ్ చెప్పినవ్ 2014 ముందు ఆంధ్ర పాలకుల చేతులో రాష్ట్రం ఉన్నపుడు ఎట్ల ఐతే ఎరువుల కొరత ఉండెనో నేడు మళ్ళీ రాష్ట్రంల ఎరువుల కొరత తెప్పించినావ్ సరే రైతు బందు అయినా మాట ప్రకారం చేస్తావేమో అని చివరి వరకు రైతులు నీ మీద నీ మాట నమ్మకం పెట్టుకుంటే నేడు దాన్ని కూడా వమ్ము చేసినవ్ రైతుల ఆగ్రహాన్ని ఎదురుకోవడానికి సిద్దంగా ఉండు రేవంత్ అని చెప్పారు. నీ ఈ తప్పుడు పరిపాలనని తిప్పికొట్టేందుకు ప్రజలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం రైతులకు రైతు భరోసా క్రింద పదిహేను వేల రూపాయలు ఇస్తామని పన్నెండు వేల రూపాయలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ఆరు గ్యారేంటిలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని ఆరు గ్యరేంటీలను అమలుపరిచేంత వరకు బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ సతీష్ కు అందజేశారు. ,ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు పి.నరసింహ గౌడ్,రాజేష్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఏ.మహిపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు జుట్లచిన్న హనుమంతు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు జగ్గలి రాములు,మొగిలప్ప, అన్వర్ హుస్సేన్, మాజీ సర్పంచ్ లు కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి, ప్రతాపరెడ్డి నరసింహ యాదవ్ శేఖర్ రెడ్డి బెల్లం శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ ఆరేవుల ఆసిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జూట్ల శంకర్,గవినోల నరసింహారెడ్డి,నారాయణరెడ్డి, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పూజారి కురుమయ్య,బోయ తిరుపతయ్య,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,జుట్ల సాగర్,శివారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,వన్నెకారి రాజు, సాదిక్ ,సోంభుపాల్ గౌడ్ ,ఉజ్జలి రవి పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని వినతి

ఇల్లందు/ జనవరి 7, (ప్రజాజ్యోతి) : మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మంగళవారం పంచాయతీ కార్యదర్శి సందీప్ కు భూపేష్ నగర్

యువకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి అంగన్వాడీ కేంద్రం అద్దె ఇంట్లోనే నడిపిస్తున్నారని, పక్కా భవనం నిర్మించాలని కోరారు. అదే విధంగా ఒక చిన్న వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, పెళ్లిలు, చావుల సమయంలో నీటి సమస్య అవుతుందని పేర్కొన్నారు. సైడ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరు వైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాందావత్ రమేష్ బాబు, వంకుడోత్ విజయ్, మైసా అశోక్, ఎలకపల్లి కోటేష్, జర్పల రాజేష్, భూక్యా అనిల్, గుగులోత్ వంశీ, గుగులోత్ రాందాస్, శెనిగరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫేడ్ ప్రభుత్వ వైద్యశాలకుహౌరెడు వీల్ ఛైర్ ల పంపిణీ

నారాయణఖేడ్: ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలనిహౌఅందుకు దాతృత్వ గుణాన్ని పెంపొందించుకోవాలనిహౌప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ రమేష్హౌఅన్నారు. మంగళవారం నాడు శాసనసభ్యులు సంజీవరెడ్డి సూచనలతో లైన్స్ సభ్యులు

వెంకట్రావు, చంద్రశేఖర్ ఆచార్య, రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు వీల్ చైర్ లను ప్రభుత్వ హాస్పిటల్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్ముల ప్రాంతమైన నారాయణఖేడ్ లో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపయుక్తంగా ప్రభుత్వ వైద్యశాల ఉందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం జరిగిన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీహౌసమావేశంలో వైద్యుల కోరిక మేరకు ఆసుపత్రుల్లో ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో హౌమౌలిక వసతుల ఏర్పాటుకు కృషి జరుగుతుందని, అందులో భాగంగానే ప్రస్తుతం రెండు వీల్ చైర్ లు అందించడం జరిగిందని, రాబోవు రోజుల్లోహౌమరిన్ని మౌలిక వసతుల కోసంహౌఎమ్మెల్యే సంజీవరెడ్డి అందించున్నారనిహౌ వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులుహౌవెంకట్రావు , సభ్యులుహౌచంద్రశేఖర్ ఆచార్య, రాజ్ కుమార్, నాయకులు శంకర్ ముదిరాజ్, వైద్య సిబ్బందిహౌతదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

జహీరాబాద్, జనవరి 07(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ మండలం కోహిర్ బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని శిశు సంక్షేమశాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి, విశాల అన్నారు. మంగళవారం జడ్పీహెచ్ఎస్ దిగ్వాల్ మరియు జడ్పి ఎచ్

ఎస్ జహీరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొహిర్ ఎస్ఐ సతీష్ వచ్చి, ఆడ పిల్లలకు చిన్నతనంలో వివాహాలు చేస్తే చట్టపరమైన కఠినచర్యలు తప్పవన్నారు. బాలల హక్కులు, బాలికలను ఎవరైనా వేధించినా, ఇబ్బందులకు గురిచేసినా, చట్టం ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని కోహిర్ ఎస్ఐ సతీష్ అన్నారు. ఆన్లైన్ ద్వారా మోసపోయిన, చైల్డ్ లేబర్, మాదక ద్రవ్యాలు, పోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, వంటి అంశాలపై విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలని, బాలలకు ఎలాంటి ఇబ్బందు లూ ఎదురైనా హెల్ప్ లైన్ నెంబర్స్ 181, 1098,100,1930 లకు ఫోన్స్ చేయాలని జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి అన్నారు. కార్యక్రమంలో డి ఎచ్ ఈ డల్యూ జెండర్ స్పెషలిస్ట్ విశాల, మరియు దిగ్వల్ స్కూల్ ఇంచార్జి ఎచ్ ఎం రవీందర్ ఉపాధ్యాయులు, జహీరాబాద్ స్కూల్ ఇంచార్జి ఎచ్ ఎం ప్రమీల, షి టీమ్ పోలీస్ భారత్, తయాబా బేగం, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజను అమ్మినట్లయితే కఠిన చర్యలు

జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశీనాథ్

జహీరాబాద్,జనవరి 07(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ పట్టణ కేంద్రం లోని సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగి అమ్మకాదారుల అందరికీ విజ్ఞప్తి ఏమనగా తెలంగాణ ప్రభుత్వం ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 సెక్షన్ 5 ప్రకారం చైనా మాంజాను నిషేధించడం జరిగింది. అదేవిధంగా చైనా మంజను అమ్మినచో ఈ చట్టం ప్రకారం ఐదు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుంది. అంతేకాకుండా వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం సెక్షన్ 51 ప్రకారం ఏడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా కలదు. కావున ఈ నిషేధించబడిన చైనామాంజ ను ఎవరు కూడా అమ్మకూడదు. అమ్మిన చో చట్టరీత్యా నేరం.జహీరాబాద్ పట్టణం లో ఏ షాప్ లో నైనా చైనా మంజ అమ్మి నచో 8712656763 నెంబర్ కు తెలియ పరచగలరని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్న జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు.

క్షీణించిన ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం

మొదటిపేజీ తరువాయి..

తెలిసిందే. అనంతరం ఆయన షరతులు లేని బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా నాలుగు రోజుల పాటు నిరాహార దీక్ష చేయడంతో ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించిందని.. ఆయనను

పట్నాలోని ఆస్పత్రికి తరలించామని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రశాంత్ కిశోర్ జనవరి 2న గాంధీ మైదానంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రావట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రశాంత్ కిశోర్ చట్టవిరుద్ధంగా నిరసన చేపట్టారని ఆరోపిస్తూ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి.. కోర్టు ముందు హాజరుపరిచారు. మళ్లీ ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూ న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతో ప్రశాంత్ దాన్ని తిరస్కరించారు. దీంతో ఆయన్ను బ్యూరో సెంట్రల్ జైలుకు తరలించారు. అనంతరం కోర్టు షరతులు లేని బెయిల్ మంజూరుచేయడంతో సోమవారం రాత్రి జైలు నుంచి విడుదలయ్యారు. పోలీసులు దీక్షను భగ్నం చేసిన అనంతరం తనను ఎక్కడికి తీసుకువెళ్తున్నారనే విషయం తెలియజేయలేదని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు పోలీసు వాహనంలోనే కూర్చోబెట్టి వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లారన్నారు. సరైన పత్రాలు లేకుండానే తనను కోర్టు నుంచి పోలీసులు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తనను జైలుకు కూడా తీసుకెళ్లలేదని పేర్కొనడం గమనార్హం.

నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం

మొదటిపేజీ తరువాయి..

అలాగే భారత్‌లోని పలు ప్రాంతాలు.. బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్‌లో సైతం భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు చైనా మీడియా సంస్థ వెల్లడించింది. టిబెట్ రాజధాని లాసాకు దాదాపు 400 కిలోమీటర్ల దూరంలోని షిగాట్సే నగరంలోని టింగ్రి కౌంటీ వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. మంగళవారం ఉదయం ఈ ప్రాంతంలో వరుసగా పలుమార్లు భూకంపం సంభవించిందని తెలిపింది. తొలుత ఉదయం 6.35కు.. ఆ తర్వాత 7.02 గంటలకు 10 కిలోమీటర్లు లోతుగా 4.7 తీవ్రతతో భూకంపం సంభవించిందని పేర్కొంది. ఆ కొద్ది సెకన్లకే అంటే.. 7.07 గంటలకు 30 కిలోమీటర్ల లోతులో మళ్లీ భూమి మరింతగా కంపించిందని.. ఇది 4.9 తీవ్రతతో వచ్చిందని చైనా మీడియా చెప్పింది. హిమాలయ ప్రాంతంలో

తరచూ భూకంపాలు సంభవిస్తోంటాయని గుర్తు చేసింది. అయితే 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతతో భూకంపం ఏర్పడిందని గుర్తు చేసింది. ఈ ఘటనలో దాదాపు 9 వేల మంది మరణించారని వివరించింది. అలాగే 22 వేల మంది గాయపడ్డారని చెప్పింది. అయితే ఈ భూకంప తీవ్రతకు లక్షలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయని గుర్తు చేసింది.

ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

మొదటిపేజీ తరువాయి..

ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా

నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.

కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేస్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన ఆనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ప్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచారణ సైతం కొనసాగుతోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వ లేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగుతుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత.. మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు. అసలు ఉన్నాడా? లేదా అన్నట్లుగా ఉందన్నారు. ఫార్ములా కార్ల రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు.. ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. తనకు గడువు ఇవ్వాలని ఈడీని ఆయన కోరారు. దీంతో జనవరి 16వ తేదీన హాజరుకావాలని కేటీఆర్‌ను ఆదేశించారు.

కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు. అయితే ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది కోర్టు. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967